

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

నూతన పార్లమెంట్ భవన నిర్మాణం చరిత్రాత్మకమైంది. నిర్మాణంలో భాగస్వాములైన ప్రధాని మోదీ, కేంద్రానికి అభినందనలు. దేశ భవిష్యత్ మార్పుకు, మార్పులు, చట్టాల రూపకల్పనకు భవనం వేదిక కావాలి. పేదరికం లేని భారత్ ఏర్పాటుకు కొత్త భవనం దిక్సూచి కావాలి.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# నిన్న.. నేడు.. రేపు







ఎన్టీఆర్ ఆశయం, చంద్రబాబు దార్శనికత, లోకేష్ పోరాట పటిమ

నేటితరం యువత చెంతకు టిడిపి భావజాలం

సంపదసృష్టి చంద్రబాబుకే సాధ్యమని విశ్వ జనాభిప్రాయం

లోకేష్ రూపంలో తెలుగుజాతికి దక్కిన భరోసా

తెలుగుజాతికి దిశానిర్దేశం చేయనున్న మహానాడు

తెలుగుదేశం పార్టీ ఈనెల 27,28 తేదీలలో జరుప తలపెట్టిన మహానాడులో ఎన్నికల శంఖారావం పూరించనున్నది. ఎన్నికలు ఏ క్షణంలో జరిగినా ఎదుర్కొనే దిశగా పార్టీ శ్రేణులను అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే సమాయత్తం చేశారు. ఈ మహానాడులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను సైతం ఘనంగా నిర్వహించనున్నారు. గత సంవత్సరం కాలంగా ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగువారంతా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. విదేశాలలో సైతం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భవించి నాలుగు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా టిడిపికి నూతన జవసత్వాలు సమకూర్చే విధంగా చంద్రబాబు శ్రేణులకు మార్గదర్శనం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్తగా ఓటర్లుగా నమోదైన యువతకు తెలుగుదేశం పార్టీ స్థాపన నాటి లక్ష్యాలు, ఆశయాలు తెలిసే అవకాశం లేదు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల సందర్భంగా నేటి తరానికి టిడిపి భావజాలం పై అవగాహన ఏర్పడేందుకు ఆస్కారం ఏర్పడింది. తెలుగుజాతికి ఎన్టీఆర్ గుర్తింపును తీసుకువస్తే, దానిని విశ్వవ్యాప్తం చేసింది చంద్రబాబు నాయుడు. తెలుగుజాతి జీవన ప్రమాణాలు పెంచటానికి, విశ్వ వీధుల్లో తెలుగు పతాక సగర్వంగా ఎగిరేందుకు చంద్రబాబు నాయుడు నిర్విరామ IIలో

# జననీరాజనాల నడుమ జమ్మలమడుగులో యువగళం



పెద్దపసుపులలో యువనేతకు ఆత్మీయ స్వాగతం

మహానాడు దృష్ట్యా 4రోజులపాటు యువగళానికి విరామం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్ర 110వరోజు కడప జిల్లా జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో జననీరాజనాల నడుమ ముందుకు సాగింది. అడుగడుగునా ప్రజలు యువనేతకు ఎదురేగి ఆత్మీయస్వాగతం పలుకుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఎన్.కొత్తపల్లి శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర.. పెద్దపసుపుల మీదుగా జమ్మలమడుగు బైపాస్ రోడ్డు వద్ద క్యాంప్ సైట్ కు చేరుకుంది. పెద్దపసుపులలో జనం రోడ్లవెంట బారులు తీరడమేగాక, భవనాలపై నిలబడి యువనేతకు అభివాదం చేశారు. పెద్దపసుపుల దళితవాడలో అక్కడి ప్రజలను కలిసి వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. పాదయాత్ర దారిలో వివిధ గ్రామాల ప్రజలు, దళితులు, ముస్లింలు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. 110వరోజున యువనేత లోకేష్ 12.3 కి.మీలు నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర Iలో



అరెరే.. ఈ రాష్ట్రంలో ఒక మహమ్మారితో పోరాడుతున్నాం మనకేం భయమా? రమ్మను!

## యువగళం పాదయాత్రకు తాత్కాలిక విరామం

30వ తేదీన తిరిగి ప్రారంభం

ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్న లోకేష్

వచ్చీరాగానే మహానాడు ఏర్పాట్లపై సమీక్ష

నేడు రాజమహేంద్రవరం వెళ్లనున్న లోకేష్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర గురువారంతో 110 రోజులు పూర్తి చేసుకున్నది. ఈనెల 27, 28 వ తేదీలలో రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ మహానాడు జరుగనున్న సందర్భంగా యువగళం 2లో

## మహానాడు ఏర్పాట్ల దృశ్యాలు





# జననీరాజనాల నడుమ జమ్మలమడుగులో యువగళం

(మొదటి పేజి తరువాయి)

1423.7 కి.మీ.లు పూర్తయింది. తెలుగుదేశం పార్టీ పెద్దపండుగ మహానాడును పురస్కరించుకొని ఈనెల 26నుంచి 29వతేదీవరకు 4రోజులపాటు యువగళం పాదయాత్రకు విరామం ప్రకటించారు. ఈనెల 30వతేదీన జమ్మలమడుగు శివారు క్యాంప్ సైట్ నుంచి 111వరోజు పాదయాత్ర నిర్వహిస్తారు.

**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**





**చిన్న వానకే రోడ్లు మునిగిపోతున్నాయి**
**-లక్ష్మీదేవి, పెద్దపసుపుల ఎస్సీ కాలనీ.**
మారుతున్న కాలానికి అనుగుణంగా ఇళ్లు ఎత్తున కట్టుకున్నాం. ఫలితంగా రోడ్లు పల్లం అయిపోయాయి. డ్రైనేజీ పూడికలు తీసేవారు లేరు. కొంతమంది అధికార పార్టీ వారు డ్రైనేజిని పూడ్చి ప్రహరీగోడ కట్టుకున్నారు. కొత్త రోడ్లు నిర్మించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయింది. చిన్న వర్షానికే రోడ్లన్నీ జలమయమైపోతున్నాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రోగంవస్తే మా గ్రామంలో సరైన ఆసుపత్రి లేదు. జమ్మలమడుగు వెళ్లాల్సిందే. కొన్ని ఇళ్లకు వెళ్లేదారిలో కనీసం దారి లేక బురదలో తిరగాల్సివస్తోంది.

**కోర్టు చెప్పినా బిల్లులు ఇవ్వలేదు**





**-నాగిరెడ్డి, లావునూరు.**
నీరు - చెట్టు కింద టీడీపీ హాయంలో చెక్ డ్యాములు, కాలువల్లో పూడికతీతలకు సుమారు రూ.కోటిలకు పనులు చేశాను. రూ.60 లక్షలు వచ్చాయి.. ఇంకా రూ. 40 లక్షలు పెండిగులో ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లుగా బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా. 12 శాతం వడ్డీతో బకాయిలు చెల్లించాలని హైకోర్టు చెప్పినా స్పందన లేదు. రూ.2 వడ్డీకి తెచ్చి పనులు చేశాను. వడ్డీకి తెచ్చిన అప్పు తీర్చడానికి 8 ఎకరాల భూమి అమ్మాను. లావునూరులోని కాంప్లెక్స్ కూడా అమ్మాను. పిల్లల్ని చదివించడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నా.



**నిర్వాసిత కాలనీలో ప్లాట్లు అమ్ముకున్నారు**
**-బొమ్మిరెడ్డి రామసుబ్బారెడ్డి, ఎర్రగుడి**
గండికోట ప్రాజెక్టు కింద నిర్వాసితులకు కాలనీలు ఏర్పాటు చేశారు. మ్యాపింగ్ లో పేర్లు లేవని కొందరికి స్థలాలు ఇవ్వలేదు. అందులో మిగిలిన ప్లాట్లు సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి అమ్ముకున్నాడు. దీనిపై ఎవరైనా మాట్లాడితే కేసులు పెట్టిస్తానని బెదిరించారు. నాకున్న 15 ఎకరాల భూమి ముంపులో పోయింది. 3 ఎకరాల్లో వరి నాటాను. చేతికి వచ్చిన వరి కోసుకుంటానన్నా అధికారులు ఒప్పుకోలేదు. రూ.3 లక్షలు విలువ చేసే మోటారు, పైపులు, సామాగ్రి కోల్పోయా. మాకు చెప్పకుండా నీళ్లు వదలడంతో పంటతోపాటు మోటార్లు కూడా కొట్టుకుపోయాయి.

**దళితుల తరపున పోరాడటమే నేరమా?**
**-జిర్రు నెల్సన్ కుమార్, జమ్మలమడుగు.**



జమ్మలమడుగు మునిసిపల్ కార్యాలయంలో రెవిన్యూ సెక్షన్ లో పన్నులు వసూలు చేసే విభాగంలో 20 ఏళ్లుగా నేను ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నా. నాకు వయసు పైబడటంతో మూడేళ్ళ క్రితం నా ఉద్యోగంలో నా కొడుకుకి అవకాశం ఇచ్చారు. గతంలో పులివెందులలో నాగమ్మ హత్యకేసులో న్యాయం చేయాలని దళిత సంఘాలు చేపట్టిన నిరసనలో నేను పాల్గొన్నానని, నా కుమారుడ్ని ఉద్యోగం నుండి తొలగించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి జరిగింది చెప్తే నువ్వు వైసీపీ కండువా వేసుకొని, ఇక ఎప్పుడూ దళిత ఉద్యమాల్లో పాల్గొనకుండా ఉంటే ఉద్యోగం ఇస్తామన్నారు. దానికి నేను ఒప్పుకోకపోవడంతో నా కుమారున్ని ఉద్యోగంలో చేర్చుకోలేదు. సాటి దళితులకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నించడం తప్పా?







చైతన్యరథం

# నిన్న.. నేడు.. రేపు

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేశారు. అదేవిధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు తీర్చిదిద్దిన తీరు దేశంలోనే ఒక నమూనాగా నిలిచింది. కాలంతో పోటీపడుతూ చంద్రబాబు రూపొందించిన ప్రణాళికల ఫలాలు నేడు ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగువారి అభ్యున్నతికి ఆలంబనగా వున్నాయి. చంద్రబాబు ఆలోచనల నుంచి ఆవిర్భవించిన సైబరాబాద్ నేడు మహానగరం గా మారి లక్షలాది మందికి ఉపాధి కల్పనా కేంద్రంగా, తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన ఆదాయవనరుగా మారింది. గతంలో రాళ్ళ గుట్టలు, పిచ్చిమొక్కలు తో నిర్మానుష్యంగా వున్న సైబరాబాద్ ప్రాంతం నేడు దేశ, విదేశీ సంస్థలతో లక్షలాది మంది ఉపాధి పొందుతూ ప్రభుత్వానికి సైతం పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుస్తున్నది. దీంతో చంద్రబాబు సంపద సృష్టికర్తగా గుర్తింపు పొందారు. అదే క్రమంలో నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలని తపన పడ్డారు. చంద్రబాబు సామర్థ్యంపై అపార నమ్మకం తో 29 వేలమందికి పైగా రైతులు రాజధాని నిర్మాణం కోసం వారి భూములను స్వచ్ఛందంగా ఇచ్చివేసారు. ఈ భూములు ఇచ్చిన రైతుల్లో ఎకరం లోపు వున్న వారు 20,490 మంది. 2 ఎకరాల లోపు రైతులు 5,227మంది, 5 ఎకరాల కంటే తక్కువ వున్నవారు 3,387 మంది వున్నారు. 5 ఎకరాలకు మించి వున్న రైతులు కేవలం 827 మంది మాత్రమే. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులలో అత్యధికులు బిసి, ఎస్సీ వర్గాలకు చెందినవారే వున్నారు. అమరావతి నిర్మాణం పూర్తయి వుంటే ప్రపంచంలో నే తొలుత దళిత బహుజన రాజధానిగా చరిత్రలో నిలిచిపోయేది. అయితే క్షుద్ర రాజకీయం ఆ అవకాశాన్ని కాలరాసింది. ప్రస్తుత పరిస్థితుల్లో అమరావతి వంటి సంపద సృష్టి కేంద్రం నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. అది కేవలం చంద్రబాబు వల్లనే సాధ్యమవుతుంది అన్న భావన ప్రతి ఒక్కరిలో నెలకొని వున్నది. మహానాడులో అందుకు సంబంధించి ఒక దృఢ సంకల్పం తీసుకునే విధంగా చంద్రబాబు శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుజాతి కి భావి ఆశాజ్యోతి గా ఆవిర్భవించారు. యువగళం పాదయాత్రతో లోకేష్ టిడిపి శ్రేణులకే కాకుండా సాధారణ ప్రజానీకానికి అత్యంత ఆప్తునిగా గుర్తింపు పొందారు. కుల, మత, వయో భేదాలతో నిమిత్తం లేకుండా అన్నివర్గాల ప్రజలు లోకేష్ ను తమ ఇంటి బిడ్డగా భావిస్తూ ఎనలేని ఆప్యాయత కనబరుస్తుండటం విశేషం. టిడిపి కి లోకేష్ ఇప్పుడు తరగని ఆస్తిగా మారారు. తాత ఎన్టీఆర్ ఆశయాలు, పట్టుదల, తండ్రి చంద్రబాబు లోని చాణక్యం, దార్శనికత కలబోతగా వున్న లోకేష్ రూపంలో తెలుగుజాతికి ఒక భరోసా దక్కింది. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ చంద్రబాబు నిర్విరామంగా పర్యటనలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. అదే సమయంలో అధికార పార్టీ ప్రజావ్యతిరేక విధానాలు, నాయకుల అవినీతిని ఎండగడుతూ బహిరంగ చర్చకు రండంటూ లోకేష్ విసురుతున్న సవాళ్లు వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు రేపటమే గాక ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగులుస్తున్నాయి. ఒక వైపు చంద్రబాబు, మరో వైపు లోకేష్ ల దన్నుతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇనుమడించిన ఉత్సాహంతో కదం తొక్కుతున్నాయి. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ 27, 28 తేదీలలో రాజమహేంద్రవరంలో నిర్వహించ తలపెట్టిన మహానాడు చరిత్రలో నిలిచిపోయే విధంగా వుండాలన్న పట్టుదల, కసితో టిడిపి శ్రేణులు పనిచేస్తున్నాయి.

## టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే ఎన్టీఆర్ కు నిజమైన నివాళి





తెలుగుజాతి ఆత్మ గౌరవ సత్తా చాటిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బోస్టన్ ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు శ్రీ బొళ్ల, రావి అంకినీడు చౌదరి, న్యూ హాంప్షైర్ ప్రెసిడెంట్ అనిల్ పొట్లూరి, సూర్య తేలప్రోలు, శ్రీనివాస గొంది, బాబురావు పోలవరపు వ్యాఖ్యానించారు. టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఇటీవల అమెరికా బోస్టన్ నగరంలో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల భాగంగా ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు పార్టీకి భారీ విరాళం ప్రకటించారని తెలిపారు. విరాళాల సేకరణకు పిలుపునిచ్చిన నిముషాల్లోనే రూ.50 లక్షలు నిధులు సమకూరాయన్నారు. దీంతో పాటు మరో కోటి రూపాయాల విరాళాలు సేకరించే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. తాము సేకరించిన నిధులను పార్టీ ప్రయోజనాలకు ఉపయోగించేలా అధినేత చంద్రబాబుకు త్వరలోనే అందజేయబోతున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం శత వసంతాల సార్వభౌమునికి నిత్య నీరాజనం కార్యక్రమం నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాళిదాసు సూరపనేని అధ్యక్షత వహించగా... ఏపీ నుంచి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ మహిళా నేత గౌతుశిరీష, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఎన్టీఆర్‌కే దక్కుతుందని, ఆయన ద్వారానే బడుగు, బలహీనవర్గాలకు నిజమైన రాజ్యాధికారం లభించిందన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని ఆమె కొనియాడారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... రాజకీయ, సినీరంగాల్లోనే కాకుండా తెలుగు నేలపై ఎన్టీఆర్ పేరు చెరగని సంతకంగా నిలిచిపోతుందన్నారు. సినీ ప్రపంచంలో ఒక అరుదైన సుందర సాంస్కృతిక స్వప్నాన్ని సాకారం చేశారు. హీరో అంటే అందరికీ ఎలా ఆదర్శంగా ఉండాలో భవిష్యత్ తరాలకు తెలియజెప్పిన ఘనత ఆయన సొంతం. అందుకే దశాబ్దాలు గడిచినా ప్రేక్షకుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజలతో మమేకమై విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకుని రాజకీయ, ఆర్థిక, సామాజిక విప్లవం తెచ్చారు. తెలుగుజాతి చరిత్ర సుసంపన్నం చేసిన మహనీయుడని కొనియాడారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వీడియో కాల్ ద్వారా పాల్గొని తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో అనిల్ పొట్లూరి, రావి అంకినీడు చౌదరి, శ్రీనివాస్ గొంది, సూర్య తేలప్రోలు, శశికాంత్ వల్లేపల్లి, శ్రీనివాస్ బొల్లా, సురేష్ దగ్గుబాటి, శ్రీకాంత్ చేబ్రోలు, సురేష్ కమ్మ, శివ దొగిపర్తి, చంద్ర వల్లూరుపల్లి, కోటేశ్వరరావు కందుకూరి, గోపి నెక్కలపూడి, మనోజ్ ఇరువూరి, అరుణ్ వెల్లంకి, కేపీ సోంపల్లి, ప్రశాంత్ కాట్రగడ్డ, కృష్ణ మణికొండ, సందీప్ అల్లూరి, బాలాజి బొమ్మిశెట్టి, సురేష్ దోనెపూడి, మోహన్ నన్నపనేని తదితరులు పాల్గొన్నారు.



### ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితంపై క్విజ్ పోటీలు, ఎన్టీఆర్ వేషధారణ పోటీలు నిర్వహించడం జరిగింది. వీటితో పాటు మా ఆ "నంద" తారకం నృత్య నాటక సంగీత కళాంజలి ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యం వంటి సాంప్రదాయ నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాత రోజుల ఫ్యాషన్ వాక్, ఎన్టీఆర్ పాటలు, డ్యాన్సులతో చేసిన సందడి చేశారు. ఆయా కార్యక్రమాలు ప్రసాంధ్రులను బాగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ అమృత భోజనం అధితుల్ని కట్టిపడేసింది. సాంస్కృతిక కార్యక్రమాలను మనోజ్ ఇరువూరి, దీప్తి నెక్కలపూడి, శైలజ చౌదరి ఇడుపుగంటి సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్‌తో పనిచేసిన గురవయ్య పమిడిముక్కల పాల్గొని ఆయన అనుభవాలను పంచుకున్నారు. బాబురావు పోలవరపు మరియు శ్రీనివాస్ గొంది పిలుపు మేరకు, ఆ శకపురుషుని ఆశయాన్ని కొనసాగించుటకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# అర్హులు అందరికీ బేషరతుగా దుల్హాన్ పథకం అమలు చేస్తాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక దుల్హాన్ పథకంలో వైసీపీ పెట్టిన షరతులన్నీ తొలగిస్తాం, అర్హులందరికీ పథకం అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం జమ్మలమడుగు బైపాస్ రోడ్డులో ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. పేద మైనారిటీల కోసం కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలి. మైనారిటీలకు ప్రత్యేక శ్మశానవాటిక, ఉర్దూ పాఠశాల నిర్మించాలి . దుల్హాన్ పథకంలో వైసీపీ పెట్టిన నిబంధనల వల్ల అతితక్కువ మందికి మాత్రమే వస్తోంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక నిబంధనలు తొలగించి దుల్హాన్ పథకాన్ని అందరికీ అందించాలి. బీడీ కార్మికులకు కాలనీలు నిర్మించి ఇళ్లు ఇవ్వాలి. తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు ఇప్పించాలి. ఆరోగ్య బీమా అమలు చేయాలి. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి వడ్డీలేని రుణాలు ఇప్పించాలి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మైనారిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. మైనారిటీలకు చెందాల్సిన రూ.5,400 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలకు చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసిపి నేతలు యథేచ్ఛగా అన్యాక్రాంతం చేస్తున్నారు. నర్సరావుపేటలో మసీదు స్థలం కబ్జాను అడ్డుకున్న ఇబ్రహీంను దారుణంగా నరికి చంపారు. పేద ముస్లింల వివాహానికి కానుకగా ఇచ్చే దుల్హాన్ పథకాన్ని అడ్డగోలు నిబంధనలతో పూర్తిగా నీరుగార్చారు. దుల్హాన్ పథకం కింద టిడిపి హయాంలో 32,722 మందికి 163.61 కోట్లు అందజేస్తే, వైసిపి ప్రభుత్వం ఊరికి ఒకరిద్దరికి కూడా పథకాన్ని ఇవ్వలేదు. గతంలో మైనారిటీలకు అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేసి మైనారిటీల స్వావలంబనకు కృషిచేస్తాం. జమ్మలమడుగు మైనారిటీలకు కమ్యూనిటీ హాలు, ఉర్దూ పాఠశాల, ప్రత్యేక శ్మశానవాటిక నిర్మిస్తాం. అర్హత ఉన్న బీడీ కార్మికులందరికీ ఉచితంగా పక్కా ఇళ్లు నిర్మిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## దళితకాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### జమ్మలమడుగులో నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక జమ్మలమడుగు దళితకాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దపసుపుల చర్చివద్ద దళితులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా కాలనీలో డ్రైనేజి నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదు. మురుగునీరు గుంతలు, డ్రైనేజీల్లో నిల్వ కారణంగా దోమల బెడద అత్యధికమై నిత్యం అనారోగ్యాలకు గురవుతున్నాం. దోమకాటువల్ల డెంగ్యూ జ్వరంతో రక్తకణాల సమస్య వచ్చి ఇద్దరు పిల్లలు మరణించారు. 20మంది ఆస్పత్రిపాలయ్యారు. వైసీపీ నాయకులు, అధికారులకు మా సమస్య ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి. మా కాలనీకి వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ పాలనలో పేదలు, దళితుల ప్రాణాలు గాలిలో దీపంగా మారాయి. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ వారి సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. జగన్ అసమర్థ పాలన కారణంగా రాష్ట్రంలో ఆరోగ్యరంగం కుప్పకూలింది. కర్నూలు, అనంతపురం వంటి పెద్దాసుపత్రుల్లో సైతం కనీసం దూది, గాజుగుడ్డలేని దుస్థితి నెలకొంది. గ్రామపంచాయితీల నిధులను ప్రభుత్వం దొంగిలించడంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా వారి వద్ద నిధుల్లేవు. ఇంటింటికీ కుళాయి అందజేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## విద్యార్థుల సంఖ్యను బట్టి జూనియర్ కళాశాలల ఏర్పాటు

### నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే ఇంటర్ చదివే విద్యార్థుల సంఖ్యను బట్టి జూనియర్ కళాశాల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం జమ్మలమడుగు నియోకవర్గం పెద్దపసుపుల జంక్షన్ లో పెద్దముడియం గ్రామరైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామం నుండి సుద్దపల్లెకు, పొలాలకు వెళ్లే రహదారిలో సీసీ రోడ్డు నిర్మించాలి. జంగాలపల్లె వెళ్లే రహదారి వద్దనున్న వంకపై బ్రిడ్జి కుందూనది వరద వస్తే మునిగిపోతుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కుందూనది వరద వల్ల మా భూములు కోతకు గురవుతున్నాయి. రాజోలి ప్రాజెక్టు నిర్మించి మా భూములకు నష్టపరిహారం ఇప్పించాలి. పెద్దముడియం గ్రామంలో జూనియర్ కాలేజ్, కళ్యాణమండపం నిర్మించాలి. మా గ్రామ ముస్లిములకు షాదీఖానా ఏర్పాటు చేయాలి అని వారు విజ్ఞప్తిచేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామీణాభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారు. గ్రామాలకు నిధులివ్వకపోగా, గ్రామపంచాయితీల్లోని రూ.8,660 కోట్లను సర్పంచ్ లకు తెలియకుండా దొంగిలించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో 25వేల కి.మీ సిసి రోడ్లు, 30లక్షల ఎల్ఇడి లైట్లు వేశాం. మౌలిక సదుపాయాలు కల్పనలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. మేం అధికారంలోకి వచ్చాక సుద్దపల్లెకు, పొలాలకు వెళ్లే పుంతరోడ్డును నిర్మిస్తాం. కుందూనది ముంపు సమస్యను పరిష్కరించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తాం. రాజోలి ప్రాజెక్టును 2.95 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించి, ఆమేరకు నిర్వాసితులందరికీ పరిహారం ఇస్తాం. పెద్దముడియంలో కళ్యాణ మండపం, మైనారిటీలకు షాదీఖానా నిర్మిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తాం



టిడిపి అధికారంలోకి రాగానే రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దపసుపుల చావిడి వద్ద గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో తాగునీరు, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి. బీసీ కాలనీలో నీటి మట్టానికి తక్కువగా ఉన్న రోడ్లను లెవల్ చేయాలి. శనగ రైతులకు మద్దతు ధర క్వింటాల్ రూ.6,500 ఇప్పించాలి. గ్రామంలోని వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలి. పంట కాలువల పూడికలు తీయించాలి. గ్రామంలోని చెరువు ప్రమాదకరంగా ఉంది. చెరువు చుట్టూ రిటైనింగ్ వాల్ కట్టించాలి. జమ్మలమడుగు నుండి పెద్దపసుపుల మధ్య ఉన్న రోడ్డును డబుల్ రోడ్డుగా చేయాలి. పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను నిర్మించాలి.

మా గ్రామం నుండి చిన్నపసుపుల, ఉప్పలపాడు, చిన్నశెట్టిపల్లికి లింకు రోడ్లు వేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి దివాలా ప్రభుత్వాన్ని చూసి కాంట్రాక్టర్లు పారిపోతున్నారు. రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కులేదు. గత నాలుగేళ్లుగా గ్రామపంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. కొన్నిచోట్ల పరువుకోసం సొంత డబ్బుతో పనులు చేసిన సర్పంచ్ లు ప్రభుత్వం నుంచి బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. టీడీపీ పాలనలో గ్రామాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 30లక్షల ఎల్ఇడి లైట్లు వేశాం. రైతులకు రూ.3,500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి గిట్టుబాటు ధర కల్పిస్తానన్న సిఎం, ఎన్నికల తర్వాత ముఖం చాటేశారు. టిడిపి అధికారంలోకి రాగానే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.సిసి రోడ్లు, లింకు రోడ్లను నిర్మిస్తాం. పెద్దపసుపుల గ్రామంలో చెరువుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# తెలుగుజాతి గుండెచప్పుడు ఎన్టీఆర్

ఒక శకం ముగిసింది. ఒక తార రాలి పోయింది. ఒక గొంతు మూగ బోయింది. ఒక తరం అంతరించిపోయింది. పీడిత జన హృదయాల్లో నుంచి ఉద్భవించిన నిలువెత్తు చైతన్యం. ప్రజాభిమానమే ఊపిరిగా శ్వాసించి, ధ్యాసించి అమ రుడైన అన్న ఎన్టీఆర్‌కు శత వసంతాల నీరాజనం. మహాత్ముల అవసరం సమా జానికి నిజంగా ఉన్నప్పుడు చాలా అరుదుగా మానవ రూపంలో ఎన్టీఆర్ లాంటి వారు ఈ భూమ్మీద అవతరిస్తారు. ఎన్టీఆర్ కాలాన్ని ప్రత్యేక యుగంగా, ఆయనొక యుగపురుషుడిగా తెలుగు సమాజం భావిస్తోంది. అందుకే ఆయన జీవితం అనేక యుగాల వారికి ఆదర్శం గా నిలుస్తుంది. ఆయనది మరణం లేని జననం. మరణించి జీవిస్తున్నారు. తెలుగువాడిలో పౌరుషాగ్ని రగిలించి జనాన్ని అదిలించి, కదిలించి చరిత్ర సృష్టించిన ఆయన చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు. పేర్లు మార్చినంత మాత్రాన ప్రజల మనస్సులో ఆయన రూపు చెదిరిపోదు. సినీ, రాజకీయ రంగాల్లో అందనంత ఎత్తుకు ఎదిగి చరిత్ర సృష్టించారు. కృష్ణుడు, రాముడు ఎలా ఉంటారంటే అది వేరే చెప్పాలా. ఎన్టీఆర్ లానే ఉంటారు. అమరుడై రెండున్నర దశాబ్దాలు దాటినా జనం గుండెల్లో సజీవంగా ఉన్నారు. 1923, మే 28న జన్మించిన ఆయన శతజయంతి ఉత్సవా లు ప్రపంచవ్యాప్తంగా జరుగు తున్నాయి. తెలుగువారున్న ప్రతిచోట, ప్రతినోట ఎన్టీఆర్ పేరే వినిపిస్తోంది. అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా తదితర ఖండాల్లో ఏడాదిపాటు జరిగాయి. మే నెలలో అమెరికాలో 50 నగరాల్లో ఈ వేడుకలు జరుగుతున్నాయి. ఫ్రిస్కోనగర మేయర్ జెఫ్ షెనీ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన జన్మదినం మే 28వ తేదీని తెలుగు వారసత్వ దినోత్సవంగా ప్రకటిం చడం తెలుగుజాతికి లభించిన అరుదైన గౌరవం. ప్రాచీన భాషలలో తెలుగు ఒకటని షెనీ కీర్తించారు. ఎన్టీఆర్ తాడిత, పీడిత ప్రజల హృదయాల్లో నుంచి ఉద్భవించిన నిలువెత్తు చైతన్యం. ప్రజల అభిమానమే ఊపిరిగా శ్వాసించిన రూపం. పోరాడే విప్లవ గీతమై, జనం గుండెచప్పుడైన ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. ఎన్టీఆర్ వ్యక్తి కాదు శక్తి.. ఆయనొక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం. ఆయన ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో జాతీయగీతంలా నేటికీ మారుమోగుతూనే ఉంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పుట్టామన్నది ముఖ్యం కాదు. ఆ ప్రాంతానికి, ఆ జాతికి ఏం చేశాం, వారిలో ఎంత స్ఫూర్తిని నింపావ న్నది ముఖ్యం. అలాంటి కారణజన్ముడు, యుగపురుషుడే ఎన్టీఆర్. అందుకే ఆయన చరిత్ర జాతిజనులు పాడుకునే జాతి గీతికలయ్యాయి. తెలుగుజాతి చరిత్రను తిరగరాసిన ఆయన చరిత్ర భావితరాలకు భగవద్గీత అవుతుంది. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది జనహితమే. అదో సంచలనం. ప్రజాశ్రేయస్సును శిరసునదాల్చి జాతి హితం కోరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి ఆశల ను, ఆశయాలను బాగా ప్రాభావితం చేశారు. రాజకీయ, సినీరంగంపైనే కాదు.. యావత్ తెలుగు నేలపై ఎన్టీఆర్ పేరు చెరగని సంతకం. ఒక మహా నటుడుగా తెలుగు ప్రజల నీరాజనాలు అందుకున్నారు. సినీ ప్రపంచంలో ఒక అరుదైన సుందర సాంస్కృతిక స్వప్నాన్ని సాకారం చేశారు. హీరో అంటే అందరికీ ఎలా ఆదర్శంగా ఉండాలో భవిష్యత్ తరాలకు తెలియజెప్పిన ఘనత ఆయన సొంతం. అందుకే దశాబ్దాలు గడిచినా ప్రేక్షకుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. తెలుగు తెరపై అందాల రాముడైనా, కొంటె కృష్ణుడైనా, ఏడు కొండలవాడైనా ఇలా ఏ పాత్రైనా ఎన్టీఆర్ చేస్తేనే ఆ పాత్రలకు నిండుదనం వస్తుంది. కేవలం పౌరాణిక పాత్రలే కాదు.. సాంఘిక, జానపద, చారిత్రక సినిమాలు ఏవైనా ఆయన నటిస్తే ఆ పాత్ర పరిపూర్ణమవుతుంది. తెలుగువారు తీర్థయాత్రలకు వెళ్లి తిరుమలలో ఏడు కొండలవాడిని దర్శించుకుని అక్కడి నుంచి మద్రాస్ వెళ్లి ఎన్టీఆర్ ను చూసిన తర్వాతే వారి యాత్రకు పరిపూర్ణత చేకూరుతుంది. నాలుగు దశాబ్దాల పాటు తనను ఆరాధించిన ప్రజలకు ఏదైనా చేయాలనే తపనతోటే రాజకీయ రంగ ప్రవేశం చేశారు. సినీ రంగంలో ఉన్నప్పుడు కూడా చైనా దురాక్రమణ జరిగిన సమయంలో అమరజవానుల కుటుంబాలను ఆదుకోవడం కోసం, దివిసీమ ఉప్పెన సందర్భంలోనూ జోలెపట్టి ఊరూరా తిరిగి, నిధులు సేకరించి బాధితులను ఆదుకున్నారు.

ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వం నెలకొని ఉన్నాయి. తెలుగు జాతికి, భాషకు గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హస్తినాపురంలో అణాపైసలకు అమ్మకా నికి పెట్టారు. ఆ నేపథ్యంలో 1982 మార్చి 29న న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పార్టీని ప్రకటించారు. ఎన్టీఆర్ ఏది ప్రారంభించినా అది తిరుగులేని విజయ మే. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతా లపై తెలుగుదేశం పార్టీ నిర్మిత మైంది. 9 నెలల పాటు అవిశ్రాంతంగా పల్లెలు, పట్టణాలు, నగరాలు కలియతిరిగారు. జనం మైళ్లకు మైళ్లు నడుచుకుంటూ పగలు, రాత్రిళ్లు తేడా లేకుండా ఆ యుగపురుషుడిని ఒక్కసారి చూడాలని, ఆయన ప్రసంగం వినాలని లక్షల సంఖ్య లో ప్రజలు హాజరయ్యేవారు. అశేష ప్రజానీకానికి ఆయన అన్నగా మారారు. సామాజిక న్యాయాన్ని, సంక్షేమ రాజ్యాన్ని ఉద్బోధించి ఉద్రూతలూగిస్తూ ఆవేశం రగిల్చారు. "తెలుగుదేశం పిలుస్తోంది. రా! కదలిరా!" అంటూ నినదించారు. చైతన్యరథమే వేదికగా అందులోనే నిద్రిస్తూ, ప్రయాణిస్తూ, రోడ్డు పక్కన కాలకృత్యాలు తీర్చుకుంటూ, అర్ధాకలితో తన కోసం తపిస్తున్న జన సముద్రాలను తన ప్రసంగాలతో ఉప్పొంగిస్తూ ఊరడిం చేవారు. ఎన్టీఆర్ ను చూసేందుకు ప్రజలు పడిన తపన... వారిని పలకరించేందుకు అన్న చూపిన అభిమానం.. ఈ ఇద్దరి పరస్పర అనుబంధం చారిత్రాత్మక సన్నివేశాలను ఆవిష్కరించింది. "చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా" అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచేవారు. తన అనర్గళమైన ప్రసంగాలతో వారిని ఉద్రూతలూగించే వారు. తాను అధికారంలోకి రాగానే సంక్షేమ రాజ్యం స్థాపిస్తానని వాగ్దానం చేసి మాట నిలుపుకున్నారు. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లంటూ" నినదించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఉద్దండులు మరోవైపు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని అతి సామాన్య యువత ఎన్టీఆర్ తరపున ఎన్నికల రణరంగంలో నిలిచారు. ఆయన చేసిన ఈ సాహసం రాజకీయ రంగాన్ని ఒక కుదుపు కుది పింది. 125 మంది పట్టభద్రులు, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 20 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీర్లు, 47 మంది లాయర్లను తన అభ్యర్థులుగా రంగంలోకి దించారు. అభ్యర్థుల సగటు వయసు కూడా 47 సంవత్సరాల లోపే. తన సైన్యంలో యువరక్తానికి, విద్యావంతు లకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేసి వారికి వీరతిలకం దిద్దారు. 294 స్థానాలు గల అసెంబ్లీలో 202 స్థానాల్లో తెలుగుదేశం విజయఢంకా మోగించింది. పోల్చైన ఓట్లలో 54.04% ఎన్టీఆర్ కు వచ్చాయి. 1983 జనవరి 9న తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేశారు. అప్పటివరకు ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం నాలుగు గోడల మధ్య గోప్యంగా జరిగేది. ప్రజల మధ్య ప్రమాణస్వీకారం చేసే సాంప్రదాయానికి నాంది పలికారు. కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి, అధికారం చేపట్టి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకెక్కారు. ఆనాటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా ఎన్టీఆర్ ను గద్దెదించారు. దీంతో యావత్ దేశం స్పందించింది. దేశవ్యాప్తంగా ప్రజల నిరసనల హెూరులో ఢిల్లీ పీఠం దద్దరి ల్లింది. ఎన్టీఆర్ నెలరోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రై అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. దీంతో తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు వచ్చాయి. పాలనా వికేంద్రీ కరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మాండలిక వ్యవస్థకు దేశం లోనే తొలిసారి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. 1107 మండలాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుంది. రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, వృద్ధాప్య పెన్షన్, తెలుగు గంగ స్థాపన.. కిలో రూ.2కే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం లాంటి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకా లన్నిటికీ ఎన్టీఆరే ఆద్యుడు. జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఒకతా టిపైకి తెచ్చి కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. దానికి ఆయనే ఛైర్మన్‌గా వ్యవహరించారు. మేమంతా జాతీయ పార్టీ ప్రాంతీయ నాయకులం. ఎన్టీఆర్ ప్రాంతీయ పార్టీ జాతీయ నాయకులు అని మాజీ ప్రధానులు ఆయన్ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు. ఇందిర హత్యతో దేశ మంతా సానుభూతి పవనాలు వీచినా 35 స్థానాలు గెలుచుకుని పార్లమెంటులో తెలుగుదేశం ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించింది. మే 28 ఎన్టీఆర్ జన్మది నాన్ని ఆత్మగౌరవ దినంగా రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించాలి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు, గౌరవం తీసుకు వచ్చిన ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవుదినంగా ప్రకటించాలి. పేర్లు మార్చినంత మాత్రాన ప్రజల హృదయాల్లో ఆయన రూపు తొలగించ లేరు. నిర్వీర్యమై, నిస్తేజమై, చేష్టలుడిగి చేవచచ్చిన తెలుగుజాతికి ప్రాణప్రతిష్ఠ చేశారు. ఎన్టీఆర్ ఖ్యాతిని ఆంగ్ల ప్రసార మాధ్యమాలు కొనియా డాయి. బ్రిటన్ వారపత్రిక "ది ఎకనమిస్ట్" ప్రత్యేక సంకల నం ద బుక్ ఆఫ్ అబిచ్యు వరీస్ లో అన్నగారి జీవిత విశేషాల సమా హారం ముద్రితమైంది. తెలుగు ప్రజలతో మమేక మై విడదీయరాని బంధాన్ని ఏర్ప రచుకుని రాజకీయ, ఆర్థిక, సామాజిక విప్లవం తెచ్చారు. తెలుగుజాతి చరిత్ర సుసంపన్నం చేసినమహనీయుడు. పోరా డే గీతమై, జనం గుండెచప్పుడై తెలు గు ప్రజలకు గమనం, గమ్యం నిర్దేశిం చారు. ఆయనొక తెలుగుతేజం, తెలుగు దనానికి నిలువెత్తు నిదర్శనం. సమున్నత వ్యక్తిత్వం, మహోన్నత మానవత్వం. తెలుగువారి ఖ్యాతిని దశదిశలా చాటిన యశస్సు. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుట ల్లో, జన హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్మర ణీయులే. అందుకే ఆయన స్థానం చరిత్ర లో సుస్థిరం. కీర్తిఅజరామరం. ఇంతటి విశిష్ట లక్షణాలు కలిగిన ఒక మహాపురు షుడిని కోల్పోవడం దేశానికే తీరని లోటు. ఎన్టీఆర్ కు శతవసంతాల నీరాజనం పలుకుతూ భారతరత్న ఇవ్వాలని యావత్ తెలుగుజాతి కోరుకుంటోంది.

- మన్నవ సుబ్బారావు,
గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# బే ఏరియాలో అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు









అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న బే ఏరియాలో తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు తెర కృష్ణుడు, వెండితెర రాముడు తెలుగింటి అన్నగారు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుక అత్యంత ఘనంగా జరిగింది. మే 19, శుక్రవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తెలుగువారు హాజర య్యారు. ఈ కార్యక్రమాన్ని 'బే ఏరియా గళం' గా పిలవబడే 'శ్రీమతి విజయ ఆసూరి' ఆసాంతం ఎంతో ఉల్లాసంగా నడిపించారు. రాజకీయాలకు అతీతంగా, ఒక తెలుగు నాయకుడు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా చాటిన ఎన్టీఆర్‌ను స్మరించుకునే కార్యక్రమం కావడంతో, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి 'జస్టిస్ ఇవి వేణుగోపాల్' ప్రధానోపన్యాసం చేశారు. తెలుగు వారి వెలుగు దీప్తి అన్న గారు: 'జస్టిస్ ఇవి వేణు గోపాల్' తెలుగు వారి వెలుగు దీప్తి నందమూరి తారక రామారావు అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి 'జస్టిస్ ఇవి వేణుగోపాల్' కొనియాడారు.

ఎన్టీఆర్ శత జయంతిని ఘనంగా జరుపుకోవడం, ప్రతి తెలుగు వారికీ గర్వకారణమన్నారు. ఎన్టీ రామారావు తెలుగు వారిగా జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. తెలుగు వారిని అవమానిస్తున్న తీరును భరించలేక, తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకను దశ దిశలా చాటుతూ ఎన్టీ రామారావు గారు తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల వ్యవధిలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కును అమలు చేసి చూపించారని చెప్పారు. ప్రతి పేదవానికి కిలో రెండు రూపాయలకే బియ్యం ఇచ్చి వారి ఆకలి తీర్చిన ఘనత అన్న గారికే దక్కిందన్నారు. ఎన్టీఆర్ మనిషి కాదని, మనిషి రూపంలో జన్మించిన పుణ్య పురుషులని తెలిపారు. మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి తీవ్ర అవమానాలు ఎదురయ్యేవని, అలాంటి పరిస్థితిని ఎన్టీఆర్ మార్చారని చెప్పారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు తెలుగు వారికిప్రత్యేక గౌరవం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌గారికే దక్కుతుందని చెప్పారు. అందుకే ఆయనను ప్రతి కుటుంబం ఆయనను పెద్ద కొడుకును చేసుకుని, అన్నగారు అని పిలుచుకుంటుందని తెలిపారు.

ప్రతి తెలుగువాని ఇంట్లో అన్నగారి ఫోటో ఉంటుందని చెప్పారు. అదే విధంగా ప్రతి గ్రామంలో అన్నగారి కాంస్య విగ్రహం ఉంటుందని ఇది ఆయనకు తెలుగు వారు ఇచ్చే గౌరవంగా పేర్కొన్నారు. మంత్ర ముగ్ధుల్ని చేసిన జస్టిస్ వేణుగోపాల్ ప్రసంగానికి ప్రేక్షకులు తమ సీట్ల నుండి లేచి కరతాళ ధ్వనులు చేశారు. ఆత్మగౌరవాన్ని చాటారు: డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న దౌత్యకార్యాలయ అధికారి 'డాక్టర్ నాగేంద్ర ప్రసాద్' మాట్లాడుతూ, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశదిశలా చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఆయన ఎక్కడున్నా తెలుగు వారి కోసం పరితపించారని పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మాభిమానం కోసం ఇంతగా కష్టపడిన వ్యక్తి మరొకరు లేరని పేర్కొన్నారు. చిన్నతనంలో అన్న గారి సినిమాలను చూసిన జ్ఞాపకాలని గుర్తు చేసుకొన్నారు. తెలుగు కోసం పరితపించారు. జయరాం కోమటి తెలుగు నేల కోసం, తెలుగు వారి కోసం పరితపించిన ఏకైక వ్యక్తి, సముజ్వల దీప్తి నందమూరి తారకరామారావు అని ఎన్నారై టీడీపీ కోఆర్డినేటర్ 'జయరాం కోమటి' పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు చేసుకోవడం మనందరి భాగ్యమని ఆయన తెలిపారు. ప్రతి తెలుగు వ్యక్తీ గర్వపడేలా చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆరేనని చెప్పారు.గత సంవత్సరం మే 28 నుంచి అమెరికా లో ప్రతి నెలా ఒక నగరంలో 12 నగరాలలో పుట్టిన రోజు వేడుకలు జరిగాయి.

ప్రపంచ వ్యాప్తంగా 100 నగరాలలో పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయి. నాకు తెలిసినంత వరకు ప్రపంచ చరిత్ర లో ఇదే మొదటి సారి అన్నారు.

అతి తక్కువ టైం లో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మిల్ పిటాస్ నగర డిప్యూటీ మేయర్ ఎవెలిన్ చువ మే 28వ తేదీని మిల్‌పిటాస్‌లో ఎన్ టీ ఆర్ తేదీ గా గుర్తిస్తూ ప్రోక్లమేషన్ అందచేస్తూ, ఎన్ టి ఆర్ సేవలను కొనియాడారు.మిల్పిటాస్ స్కూల్ బోర్డు ట్రస్టీ 'అను నుక్క' ప్రసంగించారు. పార్లమెంట్ సభ్యుడు కింజారపు రామ్మూర్తి నాయుడు డల్లాస్ నుంచి జూమ్ ద్వారా మాట్లాడారు. స్థానిక నాయకులు 'రమేష్ తంగెళ్లపల్లి' తను గతంలో పనిచేసిన సమాచార పౌర సంబంధాల శాఖ లో వృత్తి రీత్యా అన్నగారి తో న్యూస్ బ్రీఫింగ్ మరియు అన్న గారి సందేశం వీడియో రికార్డింగ్ చేసి ప్రసారం చేయుటంలో గల సాన్నిహిత్యాన్ని నెమరు వేసుకొన్నారు. కళ్యాణ్ వీరపనేని, గోకుల్ రసిరాజు, భక్తా భల్ల తదితరులు ప్రసంగించారు. ఎన్టీఆర్ అభిమాని అయిన 'శ్రీకాంత్ దొడ్డపనేని' నిద్రాహారాలు మాని భోజన ఏర్పాట్లని దగ్గర ఉండి పర్యవేక్షించారు. స్థానిక తెలుగుదేశం నాయకుడు 'వెంకట్ కోగంటి' అన్ని ఏర్పాట్లను సమన్వయ పరచి, కార్యక్రమం జయప్రదం కావడానికి కృషి చేశారు.

ఈ కార్యక్రమంలో విలేఖ్య వెనిగళ్ళ, కొర్ర జానకి దేవి, చేతన మారిపూరి, నీలిమ గరికపాటి, అన్నపూర్ణ కొర్ర, విజయ్ గుమ్మడి, వీరు వుప్పల, యం వి రావు, సతీష్ చిలుకూరి, తులసి తుమ్మల, ఆది నారాయణ, చంద్ర గుంటుపల్లి, శ్రీనివాస్ వేముల, శాస్త్రి వెనిగళ్ల, రామ్ తోట, ప్రసాద్ మంగిన, రమేష్ కొండా, రవికిరణ్ ఆలేటి, జోగి నాయుడు, వెంకట్ అడుసుమల్లి, హరి సన్నిధి, వెంకట్ జెట్టి, వెంకట్ గొంప, కోటి బాబు కోటిన, భాస్కర్ అన్నే, శ్రీనివాస వల్లూరిపల్లి, హర్ష యడ్లపాటి, లక్ష్మణ్ పరుచూరి, కళ్యాణ్ కోట, స్వరూప్ వాసిరెడ్డి, మధు కందేపి, సాయి యనమదల, పాములు నారాయణ, వినయ్ యలమర్తి, భరణి యాతం, రమేష్ నాయుడు, సుభాష్ ఆర్, రవి ఆలపాటి, సురేష్ రెడ్డి ఉయ్యూరు, భరత్ ముప్పిరాళ్ళ, చక్రధర్ అనుమోలు, నరహరి మర్నేని తదితరులు హాజరయ్యారు.

# దుబాయ్‌లో ఘనంగా 'అన్నగారి' శతజయంతి





తెలుగు వారి ఆరాధ్య దైవం. అందరి అన్నగారు ఎన్టీ రామారావు శత జయంతి వేడుకలు.. దుబాయ్‌లో ఘనంగా జరిగాయి. ఎన్నారై టీడీపీ సెల్ ఆధ్వ ర్యంలో దుబాయ్‌లోని అల్ ఖాసిస్ లో ఉన్న ఉడ్ లెమ్ పార్కు స్కూల్‌లో నిర్వ హించిన ఈ వేడుకలకు ఏపీ నుంచి పలువురు నాయకులు పాల్గొన్నారు. వీరిలో మాజీ మంత్రి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే, తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాజీ మంత్రి కేఎస్ జవహర్, తెలంగాణ తెలుగుదేశం నాయకుడు నర్సిరెడ్డి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త రవి మందలపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు బుచ్చ చౌదరి మాట్లాడుతూ, ఎన్టీఆర్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో అన్నగారు చూపిన బాటలో తాను నడిచానని, అందుకే ప్రజలకు చేరువయ్యానని చెప్పారు. దాదాపు 4 దశాబ్దాలుగా తాను రాజకీయాల్లో ఉన్నానని గోరంట్ల బుచ్చయ్య వ్యాఖ్యానిం చారు. ఈ క్రమంలో అన్నగారితో తన ప్రయాణం సుదీర్ఘంగా సాగిందన్నారు. రాజకీయంగా బీసీలకు, వెనుకబడిన వర్గాలకు అన్నగారు ఇచ్చిన ప్రాధాన్యం అంతా ఇంతా కాదన్నారు. బీసీలకు ఈ రోజు అనేక పదవులు దక్కుతున్నాయ న్నా.. ఆర్థికంగా ఆ వర్గాలు బలోపేతం అయ్యాయయన్నా.. అన్నగారు తీసుకున్న నిర్ణయా లేనని తెలిపారు. అదేవిధంగా పేదలకు ఎలా చేరువ కావాలో వారిని రాజకీయంగా ఎలా ఆదుకోవాలో కూడా తాను అన్నగారి నుంచి నేర్చుకున్నట్టు చెప్పారు. తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఎన్టీఆర్‌తో ప్రత్యక్షంగా తనకు పరిచయా లు లేకపోయినా, ఆయన అడుగు జాడల్లో తాను నడుస్తు న్నానని చెప్పారు. శక పురుషుడు జన్మించిన వందేళ్ల తర్వాత నేటి యువత ఎన్టీఆర్ గురించి స్మరించుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మాజీ మంత్రి కేఎస్ జవహర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. తనలాంటి దళితులకు ఆయన రాజకీయంగా ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జవహర్ కవితను చదివి వినిపించారు. తనకు అన్నగారితో బుద్ధ పూర్ణిమ సందర్భంగా జరిగిన పరిచ యాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రముఖ తెలంగాణ తెలుగుదేశం నాయకుడు నర్సిరెడ్డి ప్రసంగిస్తూ తనకు మాత్రమే సాధ్యమైన పంచులతో అన్న గారి మీద అభిమానాన్ని చాటుతూ ఉర్రు తలూగించారు.అమెరికాలో నివసిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త రవి మందలపు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, ఎన్టీఆర్ వేసిన బాటలో అనేక మంది రాజకీయాలలోకి వచ్చారని తెలిపారు. ప్రజకలు సేవ చేసే భాగ్యం కలగడాన్ని ఎన్టీఆర్ ఎంతో గౌరవంగా భావించారని తెలిపారు. రూపాయి జీతం తీసుకున్న ఏకైక ముఖ్యమంత్రి ఆయనేనని తెలిపారు.అన్నగారి శత జయంతి సభకు స్థానిక తెలుగు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా ఎక్కువ సంఖ్యలు పాల్గొన్నారు. అన్నగారి స్మృతులను మననం చేసుకున్నారు. చివరిలో ప్రముఖ పారిశ్రామికవేత్త రవి మందలపుని దుబాయ్ టీడీపీ అభిమానులు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమాన్ని విశ్వేస్వర రావు, దుబాయ్ ఎన్నారై అధ్యక్షులు, నిరంజన్ ఉపా అధ్యక్షులు, వాసు రెడ్డి, కార్యదర్శి, భాషా, గల్ఫ్ టీడీపీ సభ్యులు తదితరులు విజయవంతంగా నడిపించారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి మంత్రి జోగి రమేష్, ఎంపీ భరత్‌కు లేదు : పాతర్ల రమేష్



చంద్రబాబును విమర్శించే స్థాయి వైసీపీ మంత్రి జోగిరమేష్, ఎంపీ భరత్‌కు లేదని తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అని అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల విషయంలో చంద్రబాబు అడ్డుకుంటున్నారని మంత్రి జోగి రమేష్ విమర్శించడాన్ని పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. పేదలకు ఇచ్చే స్థలాల విషయంలో చంద్రబాబు ఎక్కడ అడ్డుకున్నారో మంత్రి జోగి రమేష్ చెప్పాలన్నారు. చంద్రబాబు హయాంలో 2,62,016 టిడ్కో గృహాలు నిర్మిస్తే.. జగన్ ఇంతవరకు ఆ గృహాలను పేదలకు పంపిణీ చేయలేదని ఆయన విమర్శించారు. పేదవానికి ఇల్లు ఉండాలని చంద్రబాబు ఆలోచించి టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేశారని ఆయన తెలిపారు. మంత్రి రమేష్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అప్రజాస్వామిక విధానాలపై జగన్ ప్రభుత్వం పని చేస్తోందని ఆయన విమర్శించారు. జగన్ ఎన్నికుట్రలు చేసినా ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురుచూస్తున్నారని.. చంద్రబాబును గెలిపించుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు తెలుసుకున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. జగన్‌కు పబ్లిసిటీ పిచ్చి పట్టిందన్నారు. రాష్ట్రంలో జగన్ దళితులను మోసం చేశారని. దళితులకు రక్షణ కరువైందన్నారు. కోడికత్తి డ్రామాతో దళిత బిడ్డ శ్రీనివాస్‌ను ఏళ్ల తరబడి జైలుపాలు చేశారని ఆయన విమర్శించారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు చేస్తారని వైసీపీ విష ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు.

**రైతులను మోసం చేస్తున్న జగన్ :** అమరావతి రైతులు చేస్తున్న ఉద్యమాన్ని డీఎస్పీ పోతురాజు, పోలీసులు అణిచివేయాలని చూస్తున్నారని పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతి దళిత రైతులను డీఎస్పీ పోతరాజు బూతులు తిట్టారని, మహిళలపై దౌర్యం చేయడాన్ని ఆయన ఖండించారు. ఆర్-5 జోన్ లో రైతుల భూములను అప్పనంగా కట్టబెడతారా?. జగన్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేయడం ఒప్పందాలను ఉల్లంఘించడం దేశంలో ఎక్కడైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. అమరావతి రాజధాని పరిధిలో సెంటు భూమి అని హడావుడి చేస్తున్న జగన్ ప్రభుత్వం పట్ల అమరావతి ప్రాంత ప్రజలు, రైతులు వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలిపారు. అమరావతిలో రాజధాని నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం లిఖితపూర్వకమైన హామీ ఇస్తేనే రైతులు విలువైన భూములను ప్రభుత్వానికి ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలనుకుంటే చంద్రబాబు హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు మంజూరు చేయాలన్నారు. జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పేద ప్రజలకు ఇళ్ల స్థలం రాదు.. ఓటు కూడా ఉండదని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే జగన్ ప్రభుత్వానికి తగిన శాస్తి తప్పదని.. చరిత్రహీనులుగా మిగిలిపోవడం ఖాయమని రమేష్ పేర్కొన్నారు.

## డిజిటల్ సైన్‌తో చంద్రన్న మహానాడు ఆహ్వానపత్రిక



డిజిటల్ సైన్ తో చందన్న మహా నాడు ఆహ్వాన పత్రిక ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన మహానాడు పండగకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యా యి. మొదటి రోజున ప్రతినిధుల సభ, రెండో రోజున ఎన్టీఆర్ జయంతి, బహిరంగ సభ జరగను న్నాయి. ఈ మేరకు 'మహానాడు పార్టీ ప్రతినిధుల సభకు ఆహ్వానము' పేరిట పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆహ్వానాలు పంపిస్తున్నారు. తన డిజిటల్ సైన్ తో ఉన్న ఆహ్వాన పత్రికలతో పార్టీ కేడర్‌ను ఆహ్వానిస్తున్నారు.

## ఎన్ని ఆటంకాలు సృష్టించినా మహాజనంతో ఘనంగా మహానాడు : డేగల ప్రభాకర్



వైసీపీ నాయకులు ఎన్ని ఆటం కాలు సృష్టించినా టీడీపీ మహా నాడు మహాజనంతో ఘనంగా జరిపి తీరుతామని గుంటూరు టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. రాజమండ్రిలో మహానాడు అలంకరణ బాధ్యతల్లో ఉన్న ఆయన మహానాడుకు ఆటంకాలు కల్పిస్తున్న అధికారపార్టీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహానాడుకు వస్తున్న స్పందన చూసి వైసీపీ ప్రభుత్వం గజగజ వణికిపోతుందన్నారు. మహానాడును భగ్నం చేయాలని ప్రభుత్వం విశ్వప్రయ త్నాలు చేస్తోందని ఆరోపించారు. టీడీపీ ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక నగరంలో అలకంరించిన తోరణాలపై వైసీపీ తోరణా కట్టడం, టీడీపీ ఫ్లెక్సీలను వైసీపీ ఫ్లెక్సీలతో కప్పేయడం వంటి పిల్ల చేష్టలకు దిగుతోందని ధ్వజమె త్తారు. వైసీపీ నేతలు చేసే వెకిలి చేష్టలను ప్రజలు చూస్తూ నే ఉన్నారని, ప్రభత్వ తీరును అసహ్యించుకుంటున్నారని ఆయన అన్నారు. వైసీపీ వాళ్లు ఎన్ని వేషాలు వేసినా అవి హనుమంతుడి ముందు కుప్పిగంతులేనన్నారు. అటు సూర్యుడు ఇటు పొడిచినా టీడీపీ మహానాడు సృష్టించే మహా ప్రభంజనాన్ని ఆపటం వైసీపీ తరం కాదన్నారు.

# కొత్తపేట నియోజకవర్గం వాడపల్లిలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

























చైతన్యరథం

https://www.telugudesam.org/



రాజధాని మహిళల్ని దుర్భాషలాడిన డీఎస్పీ పోతురాజు కథతేలుస్తాం. ఎవర్ని అడిగి భూములిచ్చారే అని మాఅక్కచెల్లెమ్మలను నోటికొచ్చినట్టు మాట్లాడినవాడిని వదిలేదిలేదు

– బొండా ఉమామహేశ్వరావు, పొలిట్ బ్యూరో సభ్యులు

## మహానాడుకు తరలి రండి: కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట మండలంలో శృంగవరపుకోట నియోజ కవర్గం టీడీపీ ఇంఛార్జి కోళ్ల లలిత కుమారి నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజ మహేంద్రవరం (వేమగిరి)లో ఈనెల 27, 28తేదీలలో జరగనున్న మహానాడు సభలకు శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎల్.కోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కోళ్ల లలిత కుమారి సారథ్యంలో నియోజవర్గంలో వివిధ హెూదాల్లో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, టి.ఎన్.ఎస్.ఎఫ్, ఐటీడీపీ తెలుగుయువత, తెలుగు మహిళా, తెలుగురైతు, విశాఖ పార్లమెంటరీ, రాష్ట్ర, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ శ్రేణులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి మహానాడు సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శృంవరపుకోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చింతాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట మండలం, రాజీపేట గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు, గురువారం నాడు గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ తల్లి అమ్మవారి జాతర సందర్భంగా ముఖ్య అతిథిగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో శ్రీ చింతాలమ్మ తల్లి అమ్మవారి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మండల పార్టీ ప్రచార కార్యదర్శి, క్లస్టర్ కోఆర్డినేటర్ ఇందుకూరి శ్రీను రాజు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర సెక్రెటరీ చెక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), ఎస్. కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), వార్డు మెంబర్ యలమంచిలి అక్కునాయుడు, టి.ఎన్. ఎస్.ఎఫ్ సభ్యులు గొర్రుపోటు రోహిణీ కుమార్, సిముసిరీ కొండలరావు, మౌళి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలముసుగులో రాజధాని నాశనానికే జగన్ రెడ్డి సెంటుపట్టాలు: బొండా ఉమా

పేదలముసుగులో రాజధాని నాశనానికే జగన్ రెడ్డి సెంటుపట్టాల పంపిణీకి తెరలేపాడు. ఎలాంటిమౌలిక వసతులు లేనిప్రాంతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాలిస్తే వాటితో వారికి ఒరిగేదేమిటి? రాజధానికి భూములిచ్చిన రైతులు, మహిళలపై అధికారమదం, ఖాకీజులుం ప్రదర్శిస్తున్న ముఖ్యమంత్రి, పేదలపై కపటప్రేమచూపుతూ, రాజకీయకుట్రలకు బీజంవేస్తున్నాడు. "పథకం ప్రకారం ప్రజారాజధాని అమరావతిని నాశనంచేస్తున్న జగన్మోహన్ రెడ్డి, తనకుట్రలో భాగంగానే సీఆర్డీఏ చట్టానికి తూట్లు పొడుస్తూ, నివాసయోగ్యంకాని ప్రాంతంలో, నిబంధనలకు విరుద్ధంగా పేదలకుఇళ్లపట్టాలు ఇస్తున్నాడని, టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదల నివాసానికి రాజధానిలో ప్రత్యేకంగా స్థలం కేటాయించింది. మొత్తం నిర్మాణాలకు కేటాయించిన భూమిలో 5శాతం భూమిని పేదలకు ఉచితంగా ఇస్తూ ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసింది. నివాసస్థలాలుఉండాల్సిన జోన్లో కాకుండా మరో ప్రాంతంలో జగన్ పేదలకు స్థలాలు ఇవ్వడం ముమ్మాటికీ వారిని మోసగించడమే. జగన్ పేదలకుఇస్తున్న సెంటుపట్టాభూముల్లో ఎలాంటి మౌలికవసతులు లేవు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు, విద్యుత్ వంటిసౌకర్యాలు లేకుండా ప్రజలు ఎక్కడ, ఎలా నివాస ముంటారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. రాజధాని నిర్మాణాన్ని నవనగరాలుగా నిర్మించాలన్న ఆలోచనతో మాస్టర్ ప్లాన్ రూపొందించి మరీ చంద్రబాబు పేదలనివాసకోసం ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలో కాకుండా, మరోచోట జగన్ సెంటు పట్టాలుఇవ్వడం ముమ్మాటికీ పేదల్ని దగాచేయడమే. ఎలాంటి మౌలిక వసతులులేని చోట పేదలకు ఇంటిపట్టాలిస్తే వారేం చేయాలి? పేదలకు ముఖ్యమంత్రి ఇచ్చే సెంటుపట్టాలు దేనికి పనికిరావని సుప్రీంకోర్టే చెప్పింది. రాజధాని నిర్మాణాన్ని నవనగరాలుగా నిర్మించాలని మాస్టర్ ప్లాన్ రూపొందించిన చంద్రబాబు ప్రభుత్వం, ప్రజల నివాసం కోసం రాజధానిలో ప్రత్యేకంగా కొంతభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఆ ప్రాంతానికి అన్నివసతులు కల్పించేలా ఏర్పాట్లుచేసింది. చాలావరకు రోడ్ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాం వంటివాటిని టీడీపీ ప్రభుత్వమే పూర్తిచేసింది.

రాజధాని ప్రాంతంలోని పేదలకోసం 5వేల టిడ్కో ఇళ్లను కూడా చంద్రబాబుగారిహయాంలో నిర్మించడంజరిగింది. ఆ ఇళ్లను, పేదల నివాసంకోసం కేటాయించిన స్థలాన్ని కాదని, జగన్ఎలాంటి వసతులులేనిచోట సెంటుపట్టా లు ఇస్తే పేదలు, అక్కడ ఎలాబతకాలి అని ప్రశ్నించారు. రాజధానిలో ఇళ్లపట్టాల కేటాయింపుపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఎందుకుపనికిరావని స్పష్టంగా చెప్పింది. జగన్ ఇచ్చే ఇళ్లపట్టాలు తాకట్టుపెట్టుకో వడానికి, అమ్ముకోవడానికి పనికిరావని, వాటిని తీసుకున్నవారు వాటివల్ల పొందే ఉపయోగం ఉండదని కూడా న్యాయస్థానం చెప్పింది. ప్రభుత్వం ఇచ్చే ఇళ్లపట్టాల వ్యవహారంపై రేపు హైకోర్టు లోకూడా విచారణ జరగనుంది. కోర్టుతీర్పువచ్చేవరకు ఆగకుండా రాజధానికి భూములిచ్చిన రైతులకున్యాయంచేయకుండా, వారినిరసనను ఖాతరుచేస్తూ, ముఖ్యమంత్రికావాలనే సెంటు పట్టాలపేరుతో రాజకీయకుట్రలకు తెరలేపాడు. రాజధానిలో ముఖ్యమంత్రి ఇచ్చేపనికిరాని సెంటుపట్టాలు మాకువద్దని లబ్ధిదారులు చెబుతున్నా వినకుండా, వారినిబెదిరించి ముఖ్య మంత్రి సభకుతరలించే పనిలో వైసీపీ నేతలు నిమగ్నమయ్యారు. జగన్మోహన్ రెడ్డి అధికార మదంతో, అహంకారంతో పేదల్నిభయపెట్టి, నిస్సహాయులపై జులుంప్రదర్శించి ఎంతోకాలం ముఖ్యమంత్రిస్థానంలో కొనసాగలేడు. అతనిసమయం ముగిసిపోయేరోజు దగ్గరకొచ్చింది. రాజధానిమహిళల్ని దుర్భాషలాడిన డీఎస్పీ పోతురాజు కథతేలుస్తాం. ఎవర్ని అడిగి భూములిచ్చారే అని మాఅక్కచెల్లెమ్మలను నోటికొచ్చినట్టు మాట్లాడినవాడిని వదిలేదిలేదు. ప్రైవేట్ కేసులు వేయడంతోపాటు, అతనిపై ప్రభుత్వం శాఖాపరమైనచర్యలు తీసుకునేవరకు వదిలపెట్టం. శాంతియుతమార్గంలో మహిళలు రాజధానిప్రాంతంలో నిరసనతెలుపుతుంటే, వారిపై ఓవరా క్షన్ చేసిన డీఎస్పీ పోతురాజు ఎవడు? వాడిని అడిగి రైతులురాజధానికి భూములు ఇవ్వాలా? మహిళల్ని పట్టుకొని ఇష్టమొచ్చినట్టు మాట్లాడి, వారిని దుర్భాషలాడతాడా? మహిళల్ని ఉద్దేశించి ఎవర్ని అడిగిభూములిచ్చారే అని అసభ్యంగా మాట్లాడిన పోతురాజుని ఒకటే అడుగుతున్నాం. నువ్వుఎవడ్రా, మాఅక్కచెల్లెమ్మల్ని ఆమాట అడగటానికి అని ప్రశ్నిస్తు న్నాం. పోతురాజుకి జగన్ అంటే చెప్పలేనంతప్రేమే ఉంటే వెళ్లి తాడేపల్లిలో ఊడిగంచేసు కోమంటున్నాం. శిబిరాల్లో



శాంతియుతంగా నిరసనతెలిపే హక్కు పోతురాజుకి ఎవరిచ్చారు? ఏచట్టంచెప్పిందని ఖాకీచొక్కావేసుకొని కండకావరంతో ప్రవర్తించాడో పోతురాజు సమాధానం చెప్పాలి. అచ్చోసిన ఆంబోతులాంటి పోతురాజు జగన్ అండతో రాజ ధాని మహిళలపై కండకావరం ప్రదర్శించాడు. వాళ్లచేతులువెనక్కి విరిచి తాళ్లతోకట్టి, పశుప్ర వృత్తితో ప్రవర్తించాడు. రాజధాని రైతులు, మహిళల్ని చూసి జగన్ వణికిపోతున్నా డు అనడానికి పోతురాజులాంటి పోలీసోళ్ల ప్రవర్తనే నిదర్శనం. ముఖ్యమంత్రి 4ఏళ్లుగా రాజ ధానిమహిళలు, రైతులకు ముఖం కూడా చూపించలేక తాడేపల్లిలోనే దాక్కుంటున్నాడని ఆరోపించారు. రేపు దొంగపట్టాలు ఇవ్వడానికి రాజధానికి ముఖ్యమంత్రికి వెళ్లినా, అక్కడపరదాలు, పోలీసు లమధ్యనే దాక్కుంటాడు. ప్రజల్లోకివెళ్లి, వారితో మాట్లాడేధైర్యం ఈముఖ్యమంత్రికి లేదుకదా! ఆర్-5 జోన్ పేరుతో రేపుముఖ్యమంత్రిఇచ్చే సెంటుపట్టాలు, పేదలకు ఎందుకుపనికిరావు అని వ్యాఖ్యానించారు. రాష్ట్రలో చట్టం, న్యాయం, రూల్ ఆఫ్ లా ఎక్కడా అమలు కావడంలేదు. కర్నూలుజిల్లాలో సీబీఐ అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి అవినాశ్ రెడ్డి ఆసుపత్రిలో దాక్కుంటే, రాష్ట్రపోలీసు లు, గూండాలు, రౌడీలతో కలిసి అతనికి రక్షణగానిలవడమేంటి? మూడురోజులుగా ఆసుప త్రిలోనే ఉన్న హంతకుడు అవినాశ్ రెడ్డికి కాపలగా ఉండమని ఖాకీలకుఏచట్టంచెప్పింది? అవినాశ్ రెడ్డి తల్లిఆరోగ్యం బాగానేఉందిగా అని అక్కడ విధి నిర్వహణలోఉన్న సీబీఐనోరుజారితే, అతనిపై ఎంపీగూండాలు, రౌడీలు దాడిచేసినంతపనిచేశారు. సీబీని అనరానిమాటలని నోటి కొచ్చినట్టు దూషించారు. తల్లిని అడ్డంపెట్టుకొని నాటకాలుఆడుతున్న హత్యకేసు నిందితుడి వ్యవహారం రాష్ట్రపోలీస్ అధికారులసంఘానికి కనిపించడంలేదా? సీబీఐ అరెస్ట్ నుంచి తప్పిం చుకోవడానికి పోలీసుల్ని అడ్డుపెట్టుకొని, తప్పించుకు తిరుగుతూ, తిరిగి వారినే దుర్భాలాడుతున్నా రాష్ట్ర పోలీస్ సంఘం పట్టించుకోదా?" అని ఉమామహేశ్వరరావు నిలదీశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఎన్ని కుట్రలు చేసినా అమరావతిని అంగుళం కదల్చలేరు. హక్కుల కోసం నిరసన తెలుపుతున్న అమరావతి మహిళా రైతులపై చెప్పలేని విధంగా దుర్భాషలాడుతూ, బయటకు రండి మీ సంగతి చెబుతా.. అంటూ బెదిరింపులకు దిగడం రైతులపై ఖాకీల కర్కశత్వానికి నిదర్శనం

– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



## టిడిపి జిల్లా కార్యాలయానికి ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలు

తిరువూరు నియోజకవర్గంలోని "ఇదేమి ఖర్మ"లో సేకరించిన ప్రజాభిప్రాయ పత్రాలను గురువారం విజయవాడలోని టీడిపి జిల్లా కార్యాలయానికి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ వాహనాన్ని తిరువూరు టీడిపి ఇన్‌చార్జి దేవదత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంపై 14 అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించామని. తిరువూరు నియోజకవర్గంలో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుంచి నిత్యవసరాలు కొనలేని పరిస్థితిలో ఉన్నామని ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేశారని తెలిపారు.



## బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎంకు వినతి

రాజమండ్రిలో జరిగే ఎన్టీఆర్ శతజయంతి వేడుకలకు వెళ్లేందుకు జగ్గయ్యపేట డిపో నుండి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం ఆర్టీసీ డిఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, అడుసుమిల్లి ప్రభాకర్, కొప్పుల నాగేశ్వరరావు, అయిలపోగు వెంకటేశ్వరరావు, రచ్చా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రి మహానాడుకు పెద్దఎత్తున తరలిరండి

రాజమండ్రిలో జరిగే మహానాడుకి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్ళి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పిలుపునిచ్చారు. ఆటోనగర్‌లోని జిల్లాపార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ రాజమండ్రి మహానాడు ఎన్నడూ జరగని విధంగా చరిత్రలో నిలిచిపోవాలని రాష్ట్ర పార్టీ నిర్వహిస్తుందన్నారు. మే 27న ప్రతినిధుల సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి రాష్ట్ర పార్టీ పంపిన విధంగా ఆహ్వానితులంతా హాజరవ్వాలన్నారు. తరువాత రోజు మే 28న జరిగే బహిరంగ సభకు క్రియాశీలక సభ్యులతో పాటు, అభిమానులు, సానుభూతి పరులు పెద్ద ఎత్తున హాజరవ్వాలన్నారు. బస్సులు ఏర్పాటు చేయడం జరిగుతుందని, వారంతా ఆయా డివిజన్లలో బయలుదేరి ఒక చోటకు చేరుకుని ర్యాలీగా రాజమండ్రి వెళ్ళాలని సూచించారు.

# టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం



టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇప్పటికే వైసీపీని తరిమికొట్టి.. టీడీపీని గద్దె ఎక్కించడానికి ప్రజలు సిద్ధమయ్యారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం ఛలో రాజమండ్రి ఫ్లకార్డులు ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహానాడు తెలుగోళ్ల పండగ. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ వందేళ్ల పండగ. ఇది వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిన రాష్ట్ర భవిష్యత్ బాగుచేసే ఎన్నికల ముందు జరిగే పండగ ఇది. దీనిని చారిత్రాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. యువత, రైతులు, మహిళలు, మైనార్టీలు, ఎస్సి, ఎస్టీ, బీసీ, ఓబీసీ వర్గాలందరికీ ఉపయోగపడేలా ఈ తీర్మానాలు ఉంటాయని, బహిరంగ సభ వేదిక పనులు ముమ్మరం అయ్యాయి. 25వ తేదీకి అన్ని పనులు పూర్తవుతాయన్నారు.

# నాలుగేళ్లలో 40 ఏళ్ల దోపిడి చేశారు



నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం, అచ్చమ్మపాలెం గ్రామాల్లో బుధవారం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమంలో చదలవాడ మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో వైసీపీ నాయకులు నరసరావుపేటను 40 ఏళ్ల దోపిడీ చేశారని చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. అమాయకులను బెదిరించి కప్పం వసూలు చేసి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఖజానాను నింపారని పోలీసులు, ప్రభుత్వ అధికారులు వైసీపీ నాయకులకు వత్తాసు పలుకుతూ అమాయకపు ప్రజలను హింసిస్తున్నారని చదలవాడ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు, నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకో పాలనతో ప్రజలు అల్లాడిపోతున్నారు



సైకో పాలనతో రాష్ట్ర ప్రజానీకం అల్లాడిపోతున్నారని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను ప్రత్యేక వాహనంలో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ మంగళగిరి కార్యాలయానికి తెదేపా నేతలతో కలిసి జెండా ఊపి పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జగ్గయ్యపేట నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిందని ఆయన అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన గ్రామాల్లో మంచి స్పందన లభించింది. ముఖ్యంగా మహిళలు ఈ నాలుగేళ్లలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, విద్యుత్ చార్జీల పెంపును వివరించారు. ఇసుక పాలసీ భవన నిర్మాణ రంగానికి కోలుకోలేని దెబ్బ, దీనితో రోజువారీ కూలి పని చేసుకునే భవన నిర్మాణ కార్మికులు కూడా ఉపాధి కోల్పోయారని ఆరోపించారు.

# జగన్ పాలనలో అనేక ఇబ్బందులు



పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి ముగింపు కార్యక్రమం విజయవాడ వన్ టౌన్ లోని టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఎం. ఎస్ బేగ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చిందని ప్రజలు తమ సమస్యను తమ దగ్గర ఏకరువు పెట్టారని చెప్పారు. జగన్ 4 ఏళ్ల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల పై అనేక భారాలు మోపారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి శూన్యమని, ప్రజల పై విద్యుత్ భారాలు మోపారని వ్యాఖ్యానించారు. ప్రజలు జగన్ పాలనలో ఆవేదన చెందుతున్నారని ఇదేం కర్మ రాష్ట్రానికి అనుకుంటున్నారని అన్నారు. కరోన తో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మరింత భారాలు మోపారని అన్నారు. టీడీపీ హయాంలో లబ్దిదారులకు ఇచ్చిన టిడ్కో ఇళ్లను ఇప్పటివరకు ఇవ్వలేదని చెప్పారు. తమా దృష్టికి వచ్చిన ప్రతి అంశాన్ని ఎంపీ నాని నేతృత్వంలో టీడీపీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఎన్నికల విభాగం కన్వీనర్ పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాస్ వైఫల్యాల మీద పోరాటానికి, సమస్యల పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రజల వద్దకు వెళ్తామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకృష్ణ మాట్లాడుతూ సమిష్టిగా వైసిపి ప్రభుత్వం మీద పోరాటానికి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని ప్రకటించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నాయి ఉద్యోగాలు లేక యువత ఇబ్బందులు పడుతున్నారు

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి



# మహానాడుకు యువజన విద్యార్థి లోకం తరలిరావాలి: తెలుగు యువత



రాజమహేంద్రవరంలో ఈ నెల 27,28 తేదీలలో జరగబోయే ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల మహానాడు -2023కు భారీగా యువజన విద్యార్థి లోకం తరలి వచ్చి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేసి జయప్రదం చెయ్యాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు. మహానాడు -2023 సందర్భంగా రాష్ట్ర ,జిల్లా తెలుగుయువత నాయకులు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ నిరుద్యోగలోకాన్ని వంచించిన వైసీపీ సర్కారుకు గుణపాఠం చెప్పేందుకు యువజన విద్యార్థి లోకం నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27,28 తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ఒక ప్రత్యేకత ఉందని. ఎన్టీఆర్ శతజయంతితో పాటు 2024 ఎన్నికల పార్టీ మేనిఫెస్టోపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక పాలనను ఎండగడుతూ పలు తీర్మానాలను ప్రవేశపట్టనున్నారు. మహానాడులో 27,28 తేదీలలో వాలంటీర్లుగా సేవలందించేందుకు పేర్లు నమోదు చేసుకున్నవారు 26వ తేదీ ఉదయం కల్లా రాజమహేంద్రవరం చేరుకోవాలని ప్రతిఒక్కరికి వసతితో పాటు మూడురోజులు భోజన ఏర్పాట్లు ఉంటాయని సాయికృష్ణ తెలిపారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి తెలుగుయువత విభాగం వెన్నుముక లాంటిది కాబట్టి గుంటూరు జిల్లా తెలుగు యువత కమిటీ సభ్యులందరూ కచ్చితంగా హాజరయ్యి వాలంటీర్ వ్యవస్థ పటిష్టంగా పనిచేసే విధంగా సహకరించి మహానాడుని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు,టీఎన్టియూసి జిల్లా అధికార ప్రతినిది గుంటి సతీష్,గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు ఎస్ డి జిలాని,కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు,ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు వేముల ప్రేమ్ చంద్,తెలుగుయువత నాయకులు బుల్లా కుమార్ బాబు,కళ్యాణ్,రాము , నవీన్ తథితరులు పాల్గున్నారు.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 23వ డివిజన్ లో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా శ్రీసాయినాధ్ వృద్దాశ్రమం, తులసి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరాన్ని సీనియర్ నాయకులు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇందార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ప్రారంభించారు.



పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నియోజకవర్గ స్థాయి నేతలతో సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, ముక్కపాటీ రామచంద్రయ్య, కోయ లక్ష్మయ్య, మందడపు అప్పారావు, వర్రా బాబురావు, కట్టా రమేష్, గన్నమనేని శ్రీనివాసరావు, ఎల్ రవి, అంచుల నరసింహారావు, బాల సైదులు, శివ, షేక్ అనీఫ్, షేక్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల పద్ధతులు మార్చుకోండి: మాలేపాటి



కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాలేపాటి మాట్లాడుతూ ఈనెల 27, 28వ తేదీలలో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి బస్సుల సౌకర్యార్థం కావలి ఆర్టీసీ డిఎంని కలిశారు. కేవలం ప్రభుత్వ మొండి వైఖరి వల్లే బస్సుల సౌకర్యాలను కల్పించలేకపోతున్నామని తెలియజేయడం ఎంతో బాధాకరమని అన్నారు. వైసిపి పార్టీ నిరంకుశ వైఖరిని వీడాలని సైకో ఆలోచనలతో జగన్ ఈ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని, వైసీపీ చేస్తున్న దారుణాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే వారికి బుద్ధి చెబుతారని హితువు పలికారు. వైసీపీ వారు ఎన్ని అడ్డంకులు ఏర్పరిచినా, తెలుగుదేశం పార్టీ శ్రేణులు బస్సులలో, రైళ్లలో, కారులలో, బండ్ల పైన, అనేక విధాలుగా రాజమండ్రిలో జరిగే మహానాడు కార్యక్రమానికి చేరుకొని దిగ్విజయం చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

# పోకూరు గ్రామ చెరువులో చెలరేగిపోతున్న మైనింగ్ మాఫియా: ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు నియోజకవర్గం, వలేటివారిపాలెం మండలం, పోకూరు గ్రామం చెరువులో అధికారపార్టీకి చెందిన పలువురు నేతలు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతూ కోట్లు రూపాయాల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ శ్రేణులతో కలిసి పోకూరు చెరువును పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ రహదారి పనుల కోసం పోకూరు చెరువు నుంచి 4 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తరలించేందుకు అనుమతులు తీసుకున్న కాంట్రాక్టు తీసుకున్న వల్లభనేని కన్స్టక్షన్ సంస్థ వైసీపీ నేతలు స్థానిక ఎమ్మెల్యే అండదండలతో నెల రోజుల వ్యవధిలోని పదిరెట్లు పైగా మట్టిని అక్రమంగా తవ్వి తరలించారని అన్నారు. మీటర్ లోతున మట్టిని తవ్వాలన్న నిబంధనలను అతిక్రమించి, 10 అడుగుల లోతున మట్టిని తవ్వేశారని అన్నారు. ఈ వ్యవహారంపై వారం రోజుల క్రితమే ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంలోని అనేక చెరువుల్లోనూ వైసీపీ నేతలు ఇష్టమొచ్చినట్లు మట్టిని అక్రమంగా తరలిస్తూ జేబులు నింపుకుంటున్నా రని, ఇప్పటికే నియోజకవర్గంలో వైసీపీ నేతలు గ్రావెల్, ఇసుక, మద్యం మాఫియాతో చెలరేగిపోతు న్నారని అన్నారు. వైసీపీ అక్రమాలపై తాము రాజీలేని పోరాటం చేస్తున్నామని, టీడీపీ అధికారంలోకి రాగానే మైనింగ్ కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# తెలుగుదేశం సంబరం - మహానాడుకి అందరం

## సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్న పోస్టర్

ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం వేదికగా జరిగే తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ మహానాడు, బహిరంగ సభకు ప్రజలందరినీ ఆహ్వానిస్తోంది తెలుగుదేశంపార్టీ ఇందులో భాగంగా మహానాడు కార్యక్రమానికి హాజరైందుకు వెళ్లున్న వారు వారి గ్రామాల్లో పార్టీ ఆదేశాలతో రూపొందించిన ప్రత్యేక పోస్టర్ ను ఆవిష్కరించి మహానాడుకి బయలుదేరాలని శ్రేణులకు పార్టీ నాయకులు సూచించారు. తెలుగుదేశం సంబరం మహానాడుకి అందరం అనే పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. సంబరాలు అంబరాన్ని




తాకేలా చరిత్ర సృష్టిద్దామంటూ మరికొంత మంది కామెంట్లు పెడుతూ పార్టీపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సిఎం జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు మహానాడు వేదిక కానుంది. ఈ అరాచక ప్రభుత్వ పాలన ముగింపుకు మహానాడు ద్వారా నాంది పలకాలి

– పరిటాల సునీత, మాజీ మంత్రి

# పసుపు పండుగకు తరలిరండి: పరిటాల సునీత, శ్రీరామ్ పిలుపు



రాజమండ్రిలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడును పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమం నేపథ్యంలో వారు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరుపుకునే ఈ పసుపు పండుగకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఈ వేడుకకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ప్రతి మండలం నుంచి ఒక ప్రత్యేక టీంగా ఏర్పడి వేడుకలకు రావాలన్నారు. మహానాడు విజయవంతానికి అధిక సంఖ్యలో హాజరై పార్టీ సమైఖ్యతను చాటాలన్నారు. ఈ అరాచక ప్రభుత్వ పాలన ముగింపుకు మహానాడు ద్వారా నాంది పలకాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నిర్వహించే ఈ మహానాడుకు ప్రత్యేకత ఉందన్నారు. సీఎం జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు మహానాడు వేదిక కానుందన్నారు. ఈ మహానాడుకు గ్రామగ్రామాల నుంచీ పార్టీ అనుబంధ విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

# పట్టపగలే పేదలపై దౌర్జన్యం అప్రజాస్వామ్యం



రాప్తాడు నియోజకవర్గంలో పట్టపగలే పేదలపై దౌర్జన్యం అప్రజాస్వామ్యకమని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ ఆరోపించారు. అనంతపురం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని వామపక్ష పార్టీ నేతలు, వడ్డెర సంఘాలు, రైతు సంఘాల నాయకులతో కలిసి వడ్డే వెంకట్ ముట్టడించారు. రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలంలోని అయ్యవారిపల్లి లో వైకాపా సానుభూతిపరులు తమ భూములకు దారుల విషయమై స్థానికంగా ఏళ్ల తరబడి నివసిస్తున్న వడ్డెర కుటుంబాల ఇంటి ఆవరణలోని బండలు, గేట్లను పోలీసులు, రెవెన్యూ అధికారుల సహాయంతో కూల్చివేశారు. ఈ క్రమంలో వడ్డెర మహిళ సరస్వతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయమై అనంతపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట వడ్డే వెంకట్ వడ్డెర సంఘం నాయకులు, రైతు సంఘం, వామపక్ష పార్టీలతో కలిసి ధర్నా నిర్వహించారు. రాప్తాడు మండలంలోని అయ్యవారిపల్లి లో జరిగిన దారుణాన్ని ఆర్డిఓ మధుసూదన్ కు వడ్డే వెంకట్ వివరించారు. ఈ సందర్భంగా అనంతపురం ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ అయ్యవారిపల్లి ఘటనపై సమగ్ర విచారణ జరిపి సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న వడ్డెర మహిళ సరస్వతిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వడ్డే వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని పేద ప్రజలపై వైకాపా నేతలు, సానుభూతిపరులు దౌర్జన్యాలు సాగిస్తున్నారని రాష్ట్రంలో వైకాపాకు మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రం రావణకాష్టంలో మారుతుందని తెలిపారు. ప్రజలు, విద్యావంతులు, మేధావులు రాష్ట్రంలో జరిగే దారుణాలన్నింటినీ గమనించాలని కోరారు.



యువగళం పాదయాత్ర జమ్మలమడుగు నియోజకవర్గంలో మూడోరోజు కొనసాగుతున్న సందర్భంగా ప్రొద్దుటూరు తెదేపా ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమర్ నాథరెడ్డి, కెకె. చౌదరి, జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, విశ్వనాథ్ యాదవ్ తదితరులు లోకేష్‌తో కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.



రుద్రంపేట పంచాయితీ అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ, సిపిఐ, సిపిఎం కు చెందిన 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు









రెడ్డిగూడెం మిట్టగూడెం సెంటర్ నుండి పాదయాత్రగా సభకు వచ్చిన టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకుడు ధారు నాయక్‌లు ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మైలవరం నియోజకవర్గ మినీ మహానాడును ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు 100 కిలోల భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి భారీ పెద్ద ఎత్తున హాజరైన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, టీడీపీ శ్రేణుల మధ్య తోపులాట, కొద్దిసేపు ఉద్రిక్తత, మిట్టగూడెం సెంటర్‌లో టీడీపీ శ్రేణుల బైక్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైక్ ర్యాలీకి తిరిగి అనుమతి ఇవ్వగానే వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ దేవినేని ఉమా చచ్చినా, బ్రతికినా నాగార్జున సాగర్ కాలువలో గోదావరి నీరు పారించే చేస్తా, చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం తథ్యం. రాజమండ్రిలో జరగబోయే మహానాడు రాబోయే ఎన్నికల సంగ్రామానికి శంఖారావం. కుతంత్రాలతో దేవినేని ఉమాను ఒక్కసారి దెబ్బకొట్ట గలిగారు. మైలవరంలో మళ్లీ తెలుగుదేశం జెండా ఎగురవేస్తా, 4 వేల కోట్లు ఖర్చు పెట్టబడిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పక్కన పడేశారు. తెదేపా హయంలో పెట్టిన ఎత్తిపోతల పథకాలన్నీ నాశనం చేశారు. చేతకాని ఎమ్మెల్యే 1000కోట్లు ఖర్చు పెడితే చింతలపూడి పూర్తి అయ్యేదన్నారు. చంద్రబాబుని ముఖ్య మంత్రిగా చేసుకొని చింతలపూడి పూర్తి చేసుకుందాం అని ఆరోపించారు. పోలవరం డ్యామ్ బ్యారేజ్ చేశాడు. 150 అడుగుల పోలవరం ఎత్తును 135 అడుగులకి తగ్గించారు. పనికిమాలిన ఐపాక్ టీం వాళ్ళు వచ్చి చేయాల్సిన దుర్మార్గాలన్ని చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాల్సిందే. 40 ఏళ్ల యువకుడు యువగళం పేరుతో 4వేల కిలోమీటర్లకు పరుగులు తీస్తున్నాడు. 70 ఏళ్ల వయసులో నవ యువకుడుగా చంద్రబాబు నడుస్తున్నారని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



> పథకాలు అమలులో కులం చూడం, మతం చూడం అని జగన్... పార్టీలవారీగా, కూలాలవారీగా ప్రజలను విభజించి పథకాలను అమలు చేయడం దారుణం. అన్ని వర్గాలకు న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీనే .
>
> \- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# మహానాడుకు అందరూ ఆహ్వానితులే



పట్టణ మండల పెంటపాడు మండల పార్టీ అధ్యక్షులు పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, సబ్నీసు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం వేమగిరి ప్రాంతంలో ఈ నెల 28వ తేదీన జరగనున్న మహానాడు కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని టీడీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జీ అన్నారు. గురువారం తాడేపల్లిగూడెం తన కార్యాలయంలో మహానాడు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ మహానాడును ప్రతిష్టాత్మక తీసుకోవడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికలు పార్టీకి చావు రేవో తేల్చుకోవాల్సిన సమయం అని పేర్కొన్నారు. మహానాడుకు తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి 50 బస్సులు, 200 కార్లు, మోటార్ సైకిల్లపై పార్టీ శ్రేణులను తరలించనున్నట్లు వివరించారు. మహానాడు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం



కోసిగి మండలంలోని పెద్ద భూంపల్లి గ్రామంలో గ్రామ సీనియర్ నాయకులు ఆంజనేయులు తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిక్కారెడ్డి పరామర్శించి మృతి దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబానికి పార్టీ, మేము అండగా ఉంటాం అని పాలకుర్తి తిక్కారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రాలయాన్ని ప్రారంభించిన అశోక్‌రెడ్డి



ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం గిద్దలూరు పట్టణంలోని నూతన నివిత నేత్రాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి నేత్రాలయాన్ని ప్రారంభించి, యాజమాన్యాన్ని అభినందించారు. మారుమూల ప్రాంతంలో మంచి ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మహానాడును జయప్రదం చేయండి



ఈ నెల 27, 28న టీడీపీ మహానాడురాజమహేంద్రవరంలో నిర్వహించనున్నట్లు పెద్దకడుబూరు టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి గవిగట్టు ఈరన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే పోరాడుతుందని, జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మరియు మంత్రాలయ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## రాజకీయం హుందాతనంతో ఉండాలి: ఆదిరెడ్డి



రాజకీయం హుందాతనంతో ఉండాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. గురువారం రాజమండ్రిలో ఆయన మాట్లాడుతూ వేమగిరిలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి పెడుతున్న బ్యానర్లను వైసీపీ నాయకులు తొలగించి వైసీపీ బ్యానర్లను పెడుతున్నారని ఆరోపించారు. ఇది వైసీపీ నాయకుల దాష్టీకం అని మండిపడ్డారు. దీనిపై జిల్లా ఎస్పీ, మున్సిపల్ కమీషనర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కన్నా



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 23వ డివిజన్‌లో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా శ్రీసాయినాథ్ వృద్ధాశ్రమం మరియు తులసి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సీనియర్ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు , టిడిపి మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేద్దాం



రేపు రాజమండ్రిలో జరగనున్న మహనాడు విజయవంతం చేయాలని ఈశ్వరరావు అన్నారు. రేపు రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరగనున్న మినీ మహానాడును శృంగవరపుకోట నియోజకవర్గంలో గల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు డెక్కా ఈశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన కొత్తవలస మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సారధ్యంలో నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజమహేంద్రవరంలో మే 27 28వ తేదీలలో జరగనున్న మహానాడుకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నూతన వంతెనను ఏర్పాటు చెయ్యాలి: సామకోటి



సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం కేంద్రంలోని నల్లనమ్మ ఆలయం వద్ద నూతన వంతెనను ఏర్పాటు చేయాలని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సెల్ఫీ ద్వారా వైఎస్ఆర్పిపికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వర్షాలు కురిశాయి అంటే వాహనదారులకు ప్రజలకు కష్టాలు వర్ణనాతీతమని వర్షాకాలం అధిక వర్షాలు కురవడం వల్ల వర్షం నీరు బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తుందన్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పరిస్థితిలో నెలకొందన్నారు. బుక్కపట్నం సమీపంలో ఉన్న చిత్రావతి వాగుపై అప్పట్లో సుమారు 30 సంవత్సరాల క్రితం చిత్రావతి నది నుంచి బుక్కపట్నం మరవ ద్వారా ధర్మవరం మీదుగా వెళ్లే వాగు వద్ద చిన్న వంతెనను అప్పటి ప్రయాణానికి అనుకూలంగా నిర్మించారని ప్రస్తుతం ఆ వంతెన చాలా వరకు పాతబడి దెబ్బతిన్నదనీ ఈ రహదారిపై ముదిగుబ్బ కదిరితో పాటు బుక్కపట్నం నుంచి వైద్య సేవలకు పుట్టపర్తి వెళ్తున్నారన్నారు. వర్షాకాలంలో బ్రిడ్జిపై నీరు ఎక్కువ మోతాదుల్లో ప్రవహిస్తే బుక్కపట్నం నుంచి బయటికి వెళ్లే రహదారి మరొకటి లేకపోవడంతో ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఎత్తైన నూతన వంతెనలు ఏర్పాటు చేయాలని ఎప్పటికైనా పాలకులు, ప్రభుత్వ అధికారులు ప్రజల, విద్యార్థులు కష్టాలను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వంతెనల నిర్మాణంనకు చర్యలు తీసుకోవాలని సామకోటి ఆదినారాయణ ప్రజల తరుపున సెల్ఫీ ద్వారా తెలియజేశారు.

## మళ్లీ మళ్లీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

శుష్క వాగ్దానాలు, బూటకపు. హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అనవసరమని విమర్శించిన ప్రాజెక్టులకే మళ్ళీ మళ్ళీ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తూ అపహాస్యం పాలవుతున్నారు. బందర్ పోర్టుతో సహా భావనపాడు పోర్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, భోగాపురం విమానాశ్రయాలకు మరల పునాదిరాళ్లు వేయడం అపహాస్యం కాక మరేంటి? ప్రజలకు ఇవన్నీ తెలుసు అయినా మౌనంగా చూస్తున్నారంటే వారి మనసు ల్లో ఎటువంటి అభిప్రాయాలు నాటుకుపోయి ఉంటాయో ఇట్టే ఊహించుకోవచ్చు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణలు పూర్తిచేసి, పాలనాపరమైన అనుమతు లన్నీ ఇచ్చి ప్రారంభించారు కూడా. ఎన్నికల కోసం ఆఖరి నిమిషంలో వాటిని చంద్రబాబు ప్రారంభిస్తున్నట్లు నోటికి వచ్చినట్టు మాట్లాడిన జగన్ చేస్తున్న పని ఏమిటి? చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజలను చూసి, లోకేష్ పాదయాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుంగుగుబాటుకు గురై అసహనంలో ఉన్న జగన్ చివరి నిమిషంలో హడావిడి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఎందుకు చేస్తున్నారో సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. రాజధాని అమరావతి లో పేదలకు సెంటు భూమి ఇస్తుంటే ఓర్చుకోలేని చంద్రబాబు వాటిని సమాధులు అంటున్నారని జగన్ మీడియా దుష్ప్రచారం చేస్తున్నది. గతంలో ఎడారిని, స్మశానమని నివాసాలకు అనుకూలమైన ప్రదేశం కానేకాదనీ,ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన జగన్ అదే ప్రాంతంలో పేదలకు ఇళ్లు ఎలా కడు కడతారో ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది. అమరావతి అంత గ్రాఫిక్ అన్న జగన్ అవన్నీ మర్చిపోయి నాలుగేళ్లుగా అక్కడ నుంచే పాలన సాగిస్తున్నారు. గ్రాఫిక్స్, గ్రాఫిక్స్ అంటూ చేసిన సీఎం జగన్ అక్కడ పేదలకు ఇస్తున్న ఇళ్ళ పట్టాలు కూడా గ్రాఫిక్స్ యేనా అనుమానం రాకపోదు. రాజధానిలో జగన్ పేదలకు ఇవ్వాలనుకుంటున్న 1200 ఎకరాలు ఆయన సొంతం, కష్టార్జితం కాదు కదా. 28 వేలమంది మంది రైతులు తమ ప్రాంతంలో చక్కటి మహానగరం ఏర్పడుతుందన్న ఆశతో రైతులు తమ భూములను త్యాగం చేశారు. అటువంటి త్యాగధనుల్ని రోడ్డుపాలు చేసి వారిచ్చిన 33 ఎకరాల భూమిని ఇష్టానుసారం వాడుకునే హక్కు జగన్ కు లేదు. జగన్ కు నిజంగా పేదలపై ప్రేమ, అభిమానం ఉంటే చంద్రబాబు హయాంలో పూర్తయిన టిడ్కో ఇళ్లను నాలుగేళ్లుగా వాళ్ళకి ఎందుకు ఇవ్వ లేదన్న దానికి సమాధానం లేదు. చంద్రబాబు కట్టించారు కాబట్టే ఇవ్వకూడదు అంతే.

చంద్రబాబు కు ఆ కీర్తి దక్కకూడదన్నది ఆయన భావన కావచ్చు, రైతులకు సంబంధించిన ప్లాట్లను వెంటనే అభివృద్ధి చేసి అప్పగించాలని హైకోర్టు ఆదేశిస్తే ఆ ప్లాట్లు ఆ భివృద్ధి చేయడానికి ప్రభుత్వం డబ్బులు లేవని కోర్టులో చెప్పించిన జగన్ నేను నేడు పేదలకు సెంటు పట్టాలు ఎలా ఇస్తున్నారు. వాటిని అభివృద్ధి చేయడానికి ఇప్పుడు డబ్బులు ఎలా వచ్చాయో కూడా వైసిపి సర్కార్ పెద్దలు చెప్పవలసిన అవసరం ఉంది పేదలకు సెంటు భూమి ఇవ్వడాన్ని ఎవరూ తప్పు పట్టడం లేదు గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రాజధాని పనులు పూర్తయి అన్ని సంస్థలు వచ్చి ఉంటే అమరావతి ఒకటే కాదు రాష్ట్ర రూపురేఖలు మారిపోయి ఉండేవి. ప్రజావేదిక ప్రజావేదిక విధ్వంసంతో పాలన ప్రారంభించిన జగన్ అంటీస గాని పయస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు.

# జీవన నైపుణ్యాలే విజయానికి సోపానాలు!

నాలుగు రోజుల క్రితం మా అపార్ట్మెంట్లో ఎండిపోయిన కానుగ చెట్టును కొట్టి తొలగించడానికి నలుగురు కూలీలు వచ్చారు. వారితో పాటు తగినంత పదును లేని ఒక విద్యుత్ రంపం, గొడ్డలి, కత్తి, ఒక తాడు తెచ్చారు. గంటకు పైగా ఎంత ప్రయత్నించినా చెట్టును పూర్తిగా కొట్ట లేక తంటాలు పడుతున్నారు. అతి కష్టం మీద చెట్టు చుట్టూ కొంత భాగం నరికి ఉన్నారు. చెట్టు కాండం మధ్యలో తాడు కట్టి లాగుతున్నారు. ఆ సమయంలో నేను అక్కడికి వెళ్ళాను. అక్కడి పరిస్థితులను గమనించి మంచి ఆయుధాలు తెచ్చి ఉంటే ఈ సమస్య లేదు కదా అంటూ ప్రశ్నించాను. అవి తమవి కాదని, బాడుగకు తెచ్చామని తెలిపారు. ఆ దశలో కొత్తవి తీసుకుని రావడం లేదా పదును పెట్టించడం వీలు కాదని కూడా చెప్పారు. ఆ సమయంలో వారితో వాదనలు, విమర్శల వల్ల ప్రయోజనం లేదని గ్రహించాను. తాడును పైన కొమ్మకు కట్టమని చూచించాను. ఆ నలుగురితో పాటు అక్కడ ఉన్న మరో ముగ్గురు యువకులను పిలిచి, నేనూ కలసి కొంత దూరంలో నిలబడి తాడును పట్టుకుని ఊపి ఊపి బలంగా లాగాము. కొద్ది ప్రయత్నంతో చెట్టు కూలి కింద పడిపోయింది. అక్కడ ఉన్న ఎంబీఏ చదివిన ఒక యువకుడు నన్ను ప్రశంసిస్తూ, మీకు బాల్యంలో చెట్లు నరికిన అనుభవం ఉందా అంటూ ప్రశ్నించారు. అప్పుడు అతనికి తాను ఎంబీఏలో చదువుకున్న కొన్ని సూత్రాలను విశ్లేషించి నిర్వహణకు తోడ్పడే నైపుణ్యాలను గూర్చి చెప్పాను. అతనే కాదు, ఎవరైనా చేసే పనిలో విజయం సాధించడానికి కొన్ని నైపుణ్యాలు సోపానాలుగా తోడ్పడుతాయి. వాటిని ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవన నైపుణ్యాలుగా నిర్వచించడం జరిగింది. సమర్థవంతంగా జీవనం సాగించడానికి పది అంతర్గత నైపుణ్యాలు అవసరమని గుర్తించారు.

1.స్వీయ అవగాహన : తన సామర్థ్యం , పరిమితులు, ఇష్టాయిష్టాలు, ఆకాంక్షలు గుర్తించే నైపుణ్యం చాలా అవసరం. స్వీయ విశ్లేషణతో పాటు, పరిసరాలు, పరిస్థితుల పట్ల అవగాహన పెంచుకున్న వారు చేసే పనిలో రాణించేందుకు అవకాశం ఉంటుంది.గుడ్డెద్దు చేలో పడినట్టు వ్యవహరించే వారు సమస్యల్లో కూరుకుపోయి, ఒత్తిడికి గురికావలసి వస్తుంది.

2.సహానుభూతి: మనం ఇతరుల స్థానంలో ఉండి ఆలోచించే స్థితిని సహానుభూతి అంటాము.ఇతరుల పాత్రలో ప్రవేశించి ఆలోచించే ఈ నైపుణ్యం వల్ల కోపం, అవేశం తగ్గి పరిస్తితి చక్కగా అర్థం అవుతుంది. ఎదుటి వారిని విమర్శించడం కంటే వారి పరిస్తితి అర్థం చేసుకుంటే పరిష్కార మార్గం స్ఫురిస్తుంది.

3.సమస్యల పరిష్కార యుక్తి .: సమస్యలు ఎదురైనప్పుడు భయం, ఆందోళనకు గురైతే విసుగు, విరక్తి కలుగుతుంది. అలా కాకుండా సమస్యకు కారణాలను విశ్లేషించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాల నుండి యోగ్యమైన, శ్రేష్ఠమైన మార్గం ఎంచుకోవాలి.

4.నిర్ణయాత్మక శక్తి : మనం నిర్ణయాలను తీసుకునే సమయంలోనే చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఆచి తూచి అడుగు వేయాలి. ఏది, ఎందుకు,ఎప్పుడు,ఎలా చేయాలి అన్న విషయంపై స్పష్టత ఉండాలి. మధ్యలో కలిగే సమస్యలు, అవరోధాలు పట్ల దృష్టి పెట్టాలి.వాటి పరిష్కార మార్గాలు ఆలోచించి జాగ్రత్త పడాలి.మంచి నిర్ణయంతో సగం విజయం సాధించినట్టు అంటారు అనుభవజ్ఞులు.

5.ప్రభావిత భావ వ్యక్తీకరణ : భావాలు, ఆలోచనలను ఎదుటి వారికి అర్థమయ్యేలా వ్యక్తీకరించడం ఒక కళ. ఎదుటి వారిని ప్రభావితం చేసి ఆకట్టుకుని పని చేయినడం మంచి నైపుణ్యం. మాటలు, చేతల ద్వాల సమాచారం అందించి బృందాన్ని నడిపించి లక్ష్యం సాధించడంలో భావ వ్యక్తీకరణకు నైపుణ్యం అద్భుతంగా పనిచేస్తుంది.

6.విమర్శనాత్మక ఆలోచన : మనం చేసే అలోచనలు, విమర్శనాత్మకంగా, తార్కికంగా ఉండాలి. అప్పుడు అనవసర సమస్యలు తలెత్తే అవకాశాలు తగ్గిపోతాయి. అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించే, గుణ దోషాలను స్థూలంగా పరీక్షించి అడుగు ముందుకు వేయాలి.

7.సృజనాత్మక ఆలోచన : మనం చేసే ఆలోచనలు, పనులు సృజనాత్మకంగా ఉంటే అందరినీ సులభంగా ఆకట్టు కోవచ్చు. సాంప్రదాయ పద్ధతుల కంటే భిన్నంగా ఉండాలి. అభినవ పద్ధతుల్లో ఏదేని సమస్య లేదా పరిస్థితిని గూర్చి ఆలోచించడం అలవాటు చేసుకోవాలి.

8.పరస్పర సంబంధాల నిర్వహణ : సమాజంలో రాణించాలంటే పరస్పర సంబంధాలు చాలా అవసరం. కుటుంబ సంబంధాలు, వృత్తి సంబంధాలు, సాంఘిక సంబంధాలు అన్నీ ఇందులోకే వస్తాయి. నిత్య జీవితంలో ఎల్లప్పుడు ఇతరులతో ఆత్మీయ, స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించాలి

9. ఉద్వేగ నియంత్రణ : అనవసరంగా కోపం, అవేశం ప్రదర్శిస్తే మానవ సంబంధాలు దెబ్బతింటాయి. ప్రతి దానికి పొగిడి చనువు ఇస్తే నెత్తిన కూర్చునే ప్రమాదం ఉంటుంది. అందుకే ఉద్వేగాలను ఎప్పుడు,ఎలా, ఎంత మోతాదులో ప్రదర్శించాలి అన్నది సాధన చేయాలి.వ్యక్తిగత, ఇతరుల భావాలను అలాగే వాటి వలన ఏర్పడే పరిణామాలు గుర్తించి నియంత్రణ పాటించాలి

10. ఒత్తిళ్ళ నిర్వహణ: మానసిక ఒత్తిడి ఎవరికైనా తప్పదు. దీనికి నివారణ లేదు. నిర్వహణ, నియంత్రణ మాత్రమే సాధ్యం. అందుకే ఒత్తిడి కలిగించే కారణాలను వెదకి వాటివలన ఏర్పడే శారీరక, మానసిక పరిణామాలను దృష్టిలో పెట్టుకొని అదుపు చేసుకోవాలి. ఈ పది నైపుణ్యాలను అలవర్చుకుని ఆచరిస్తే విజయ శిఖరాలను సులభంగా అధిరోహించే అవకాశం ఉంటుంది.



డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి
టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి


## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా ! ఛలో రాజమహేంద్రవరం....
మే 27,28 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగే మహా వేడుక 'మహానాడు-2023'ను ప్రతీ ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేద్దాం.- అనిత

## మొండితోక బ్రదర్స్ అవినీతికి పాల్పడుతున్నారు : బుద్దా వెంకన్న



నందిగామలో తంగిరాల సౌమ్య ప్రజల కోసం, ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై పోరాటం చేస్తోందని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆమె తన పెన్షన్ డబ్బులతో జీవనం సాగిస్తోందని.. అవినీతికి ఎప్పుడూ పాల్పడలేదన్నారు. గతంలో సౌమ్య ఎమ్మెల్యేగా ఉన్నా.. ఆమెకు ఎప్పుడూ అవినీతి మచ్చ లేదని బుద్దా వెంకన్న అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు బ్రదర్స్ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. వారి అరాచకాలు బయట పెట్టిన వారిపైనా దాడులకు తెగబడ్డారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటన్నింటి పైనా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు వయసును కూడా లెక్క చేయకుండా వైసీపీ నాయకులు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. ఫ్యాక్షన్ సీఎం ఇలాకాలో వారి రౌడీయిజం లెక్క చేయకుండా.. ప్రాణాలను పట్టించుకోకుండా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యాత్ర చేస్తున్నారన్నారు. అవినీతి పరుడైన జగన్‌ను గద్దె దించి, ఈ రాష్ట్రానికి, ప్రజలకు మంచి చేయాలని చంద్రబాబు, లోకేషులు యాత్రలు చేస్తున్నారన్నారు. మా ఎంపీ కేశినేని నాని వ్యాఖ్యలపై తాను స్పందించబోనన్నారు. ఆయన ఏ ఉద్దేశంతో మాట్లాడారో తనకు తెలియదన్నారు. ఇది తన ఆలోచన అన్నారు. టీడీపీకి నష్టం కల్గించేలా ఎటువంటి వ్యాఖ్యలు తాను చేయబోనన్నారు. మొండితోక జగన్మోహన్ రావు మొన్న మాట్లాడిన వ్యాఖ్యలకు ఇది తన కౌంటర్ అని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

## నారా లోకేష్ యువగళంలో పాల్గొన్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే



జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లి గ్రామంలో టిడిపి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బద్వేలు మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ మరియు యువనాయకుడు రితిష్ కుమార్ రెడ్డి లు పాల్గొని ఆయన వెంట నడిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : విఖ్యాత్‌రెడ్డి



ఆళ్లగడ్డ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క భూమా అభిమానికి, తెలుగుదేశం కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు కుటుంబ సభ్యులుగా అన్ని తామై పాదయాత్రను విజయవంతం చేసి అక్క లేని లోటు మీరు తీర్చారని తెలిపారు.



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా తాడిగడప మునిసిపాలిటీ, యనమలకుదురు గ్రామం నందు ఎన్టీఆర్ సెంటర్ నందు అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, కొనకల్ల బుల్లయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దాం



తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దామని ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం ఎర్రావారిపాలెం మండలం, నెరబైలు, చింతగుంట పంచాయతీలలో పులివర్తి సుధారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ గెలుపుకు బూత్ లెవెల్ కమిటీలు పటిష్టం కావాలని అన్నారు. బూత్ కమిటీలే గెలుపుకు ప్రధాన కారణమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ క్యాడర్‌ను పటిష్టం చేయాలన్నారు. చంద్రగిరి చరిత్రలో నిలిచిపోయే చారిత్రాత్మక విజయాన్ని పులివర్తి నాని కైవసం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం బూత్ లెవెల్ ఇన్చార్జిలతో సెక్షన్ ఇంచార్జి లతో పార్టీ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. పులివర్తి నాని గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునిలా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్రంలో నెలకొన్న అరాచక పాలన, పేద ప్రజలను పన్నులతో వేదిస్తున్న వైసిపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బాగంగా పొన్నూరు మండలం ఆలూరు గ్రామములో ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలు సేకరించి ధైర్యం చెప్పిన ధూళిపాళ్ల నరేంద్ర

## మహానాడును విజయవంతం చేద్దాం: వేగుళ్ల



ఈనెల 27, 28వ తేదీల్లో రాజమండ్రిలో జరుగుతున్న స్వర్గీయ అన్న ఎన్టీఆర్ గారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మహానాడును విజయవంతం చేయవలసినదిగా మండపేట శాసన సభ్యులు శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ రోజు జరిగిన ఈ సమావేశంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు నియోజకవర్గ ముఖ్య నాయకులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మహానాడు ఈసారి రాజమండ్రి వేదికగా జరుగుతోందన్నారు. ముఖ్యంగా 27వ తేదిన పార్టీ ప్రతినిధులు మాత్రమే ఆహ్వానితులు కావున తప్పనిసరిగా మహానాడుకు రావలసినదిగా కోరారు. 28వ తేదిన మధ్యాహ్నం 3.00 గంటలకు బహిరంగ సభకు అందరూ ఆహ్వానితులే, కావున మనకు దగ్గరగా వేమగిరిలో జరుగుతున్న ఈ మహానాడును అధిక సంఖ్యలో మండపేట నియోజక వర్గ నుండి నాయకులు కార్యకర్తలు, అభిమానులు వివిధ పదవులు ఉన్నవారు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి కోరారు. మన నియోజకవర్గం నుండి వచ్చే వారికి 30 వేల మందికి అన్ని ఏర్పాట్లు చేయడమైనది శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



నూతన పార్లమెంటు భవన నిర్మాణ ఆలోచన మాజీ ప్రధాని పి.వి. నర్సింహరావుది. 1991-92లో పి.వి ఈ ప్రతిపాదన చేశారు. ఆ సమయంలో శివరాజ్ పాటిల్ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. కొత్త భవనాన్ని నిర్మించడం మంచి పరిణామం. - గులాంనబీ ఆజాద్

# పార్లమెంటు భవనం ప్రారంభ వివాదం.. సుప్రీంలో పిల్

పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవంపై ప్రభుత్వం, విపక్షాల మధ్య వివాదం కొనసాగుతున్న వేళ.. తాజాగా ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. మే 28న పార్లమెంటు కొత్త భవన ప్రారంభం రాష్ట్రపతి చేతుల మీదుగా జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం ద్వారా లోక్‌సభ సెక్రటేరియట్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని అందులో పేర్కొన్నారు.

'ప్రధానమంత్రి నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తారు. ప్రధాని సలహాతో ఇతర మంత్రులను రాష్ట్రపతి నియమిస్తారు. గవర్నర్లు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, కాగ్, యూపీఎస్సీ ఛైర్మన్, సీఈసీ,



ఫైనాన్షియల్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు. అటువంటి రాష్ట్రపతిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించకుండా లోక్‌సభ సెక్రటేరియట్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది' అని న్యాయవాది జయా సుఖిన్ దాఖలు చేసిన పిల్‌లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అక్రమం, ఏకపక్షం, అధికార దుర్వినియోగం, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ కేసులో లోక్‌సభ సెక్రటేరియట్, కేంద్ర హోంశాఖతోపాటు న్యాయశాఖను పార్టీలుగా చేర్చారు.

**స్వీయ ప్రచారం కోసమే..**

పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవడంపై కాంగ్రెస్ పార్టీ తన విమర్శలకు ఎక్కుపెట్టింది. స్వీయ ప్రచారం చేసుకోవాలనే కోరికతోనే తొలి గిరిజన మహిళా రాష్ట్రపతిని దూరం పెట్టారని మండిపడింది. కేంద్ర ప్రభుత్వ అహంకారపూరిత విధానం పార్లమెంటరీ వ్యవస్థను నాశనం చేస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది.

## కశ్మీర్‌లో జి-20 సదస్సు సరికాదు: నోమ్ చోమ్స్కీ

జి- 20 ప్రతినిధులు తమ మూడు రోజుల శ్రీనగర్ పర్యటనను బుధవారం నగరంలోని కొన్ని సుందరమైన ప్రదేశాలను సందర్శించి ముగించారు. మూడు సభ్య దేశాలైన చైనా, సౌదీ అరేబియా, టర్కీ, అతిథి దేశం ఈజిప్ట్ ఈవెంట్‌ను బహిష్కరించిన తరువాత జి-20 సమావేశం సోమవారం వివాదాస్పద గమనికతో ప్రారంభమైంది. 2019లో ప్రత్యేక హోదాను రద్దు చేసిన తర్వాత కశ్మీర్‌లో జరిగిన మొదటి అతిపెద్ద అంతర్జాతీయ కార్యక్రమం ఇది. మంగళవారం రాత్రి విడుదల చేసిన వీడియోలో కశ్మీర్‌లో జి 20 సమావేశాన్ని నిర్వహించడం, పర్యాటక సమావేశాన్ని మాత్రమే నిర్వహించడం అనాలోచితమని చోమ్స్కీ అన్నారు. '1947లో జమ్మూ కశ్మీర్ భారతదేశంలో చేరిన చట్టపరమైన ఒప్పందాన్ని భారతదేశం పూర్తిగా కూల్చివేయడంతో చాలామంది బాధితుల్లో (విభజన వారసత్వం) కశ్మీర్ ఒకటి, దాని కష్టాలు తరువాతి సంవత్సరాల్లో మరింత కఠినమైన రూపాలను తీసుకున్నాయి. ప్రాథమిక హక్కులను కూడా కోల్పోయింది" అని చోమ్స్కీ చెప్పారు. న్యూయార్క్‌కు చెందిన కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ కశ్మీర్‌లో భారతదేశం సాధారణ స్థితిని ప్రదర్శించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ పత్రికా స్వేచ్ఛపై దాడి జరుగుతోందని పేర్కొన్నారు.

## గుట్కా, పొగాకులపై మరో యేడాది నిషేధం



పొగాకు, పాన్ మసాలా తదితర పొగాకు ఉత్పత్తులపై మరో ఏడాది నిషేధం విధిస్తూ తమిళనాడు థప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో గుట్కా, పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ అన్నాడీఎంకే ప్రభుత్వం 2018లో ఉత్తర్వులు జారీ చేసింది. ఆహార భద్రతా శాఖ కమిషనర్ జారీ చేసిన నిషేధ ఉత్తర్వులు వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీ షన్‌ను విచారించిన మద్రాసు హైకోర్టు నిషేధ ఉత్తర్వులు రద్దు చేస్తూ జనవరిలో తీర్పు వెలువరించింది. దీన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీలు చేసింది. ద్నాన విచారించిన సుప్రీంకోర్టు, మద్రాసు హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధిస్తూ, గుట్కా పాన్ మసాలా తదితర పొగాకు ఉత్పత్తులను నిషేధించేలా కొత్త ఆర్డినెన్స్ జారీకి అనుమతించింది. ఈమేరకు రాష్ట్రంలో నికోటిన్, పొగాకుకు సంబంధించిన గుట్కా, పాన్ మసాలా సహా పొగాకు ఉత్పత్తుల తయారీ, విక్రయాలకు ఏడాది నిషేధం విధిస్తూ ఆహార భద్రత శాఖ కమిషనర్ కొత్తగా ఆర్డినెన్స్ జారీ చేశారు.

# సవాళ్లనే సవాలు చేస్తా!

### భారత్ అంటే అందరికీ అద్వితీయ గౌరవం

### ఢిల్లీలో మూడు దేశాల పర్యటనానంతరం ప్రధాని మోదీ



మూడు దేశాల్లో తన ఆరు రోజుల పర్యటనలో ప్రతిక్షణాన్ని బిజెపి కార్యకర్తలు, మద్దతుదారులు భారతదేశం కోసం ఉపయోగించుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం నొక్కి చెప్పారు. న్యూఢిల్లీ పాలం విమానాశ్రయం వెలుపల తనకు స్వాగతం పలికేందుకు తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ, సిడ్నీలో జరిగిన భారతీయ సంఘం కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, ఆ దేశ అధికార పార్టీ కార్యకర్తలు మాత్రమే కాకుండా మాజీ ప్రధాని, ప్రతిపక్ష సభ్యులు కూడా హాజరయ్యారని పేర్కొన్నారు. 'ఇది ప్రజాస్వామ్య వాతావరణం. భారతీయ సమాజ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చేరారు" అని మోదీ అన్నారు. ఈ 'ప్రజాస్వామ్య ఆత్మ, బలం" ప్రదర్శనను ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ భారత ప్రతినిధికి గౌరవమిచ్చారని, అది మోదీ కీర్తికి సంబంధించినది కాదు, భారతదేశ బలం గురించి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు, అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న అనేక మంది ఆదివారం కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు వచ్చాయి. అయితే ప్రధాని తన ప్రసంగంలో ఈ విషయాన్ని నేరుగా ప్రస్తావించలేదు. తాను భారతదేశం గురించి, విదేశాల్లోని ప్రజల బలాబలాల గురించి నమ్మకంగా మాట్లాడుతున్నానని, ఇక్కడి ప్రజలు మెజారిటీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందున ప్రపంచం వింటుందని అన్నారు. ఆయన చెప్పేది 140 కోట్ల మంది భారత ప్రజల గొంతు అని ప్రపంచ నాయకులకు తెలుసునని ప్రధాని అన్నారు. భారతదేశం, దాని మూలాలను పటిష్టం చేసుకునే సవాళ్లను ఎదుర్కొంటుందని, అదే సమయంలో ప్రపంచం ఆశించిన విధంగా కొత్త గరిష్ట స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు. సవాళ్లు పెద్దవి. కానీ సవాళ్లను సవాలు చేయడం నా స్వభావమని ప్రధాని చెప్పారు. ఈ అంచనాలను సకాలంలో అందుకోవడంలో తమ ప్రభుత్వం విజయం సాధిస్తుందని ఉత్సాహంగా ఉన్న ప్రేక్షకుల ముందు విశ్వాసం వ్యక్తం చేశారు. దేశం నుంచి ప్రపంచ అంచనాలు పెరుగుతున్నాయని, భారతదేశం ఏమి ఆలోచిస్తుందో ప్రపంచం ఇప్పుడు తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పర్యటన సందర్భంగా పసిఫిక్ ద్వీప దేశాల ప్రజలు అందించిన గౌరవం గురించి మోదీ మాట్లాడారు. మహమ్మారి సమయంలో వారికి పంపిన కోవిడ్-19 వ్యాక్సిన్లకు భారతదేశానికి కృతజ్ఞతలు తెలిపారని చెప్పారు. 'గుర్తుంచుకోండి...ఇది బుద్ధుడి భూమి, గాంధీ భూమి. మేము మా శత్రువుల పట్ల కూడా శ్రద్ధ వహిస్తాము. కరుణతో ప్రేరేపించబడిన వ్యక్తుల'మని నొక్కి చెప్పారు. అంతకుముందు బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా మాట్లాడారు. మోదీ నాయకత్వం వల్ల ప్రపంచం కొత్త భారతదేశాన్ని కొత్త కోణంతో చూస్తోందని జైశంకర్ అన్నారు.

## లోక్‌సభ మాజీ స్పీకర్ జోషికి తీవ్ర అస్వస్థత



ముంబయి: మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్ మనోహర్ జోషి(85) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెదడులో రక్త స్రావం కావడంతో ఈ నెల 22న ముంబయిలోని పి.డి.హిందుజా ఆస్పత్రిలో చేర్చారు. ఆయనను ఐసీయూలో ఉంచామని, ఇప్పటికీ పాక్షికంగా అపస్మారక స్థితిలోనే ఉన్నారని ఆస్పత్రి వర్గాలు బుధవారం వెల్లడించాయి. వెంటిలేటర్ అవసరం లేకుండా జోషి స్వయంగా శ్వాస తీసుకోగలుగుతున్నారని తెలిపాయి. శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే, ఆయన భార్య రష్మీ మంగళవారం ఆస్పత్రికి వెళ్లి జోషి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. శివసేన ఆవిర్భావం నుంచి జోషి ఆ పార్టీ సభ్యుడిగా ఉన్నారు. మహారాష్ట్రలో 1995 మార్చిలో ఏర్పడిన భాజపా-శివసేన సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. శివసేన తరఫున తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ముంబయి మేయరుగా, శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా, వాజ్‌పేయీ ప్రభుత్వంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిగా జోషి బాధ్యతలు నిర్వహించారు.

# ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/

సుప్రీం కోర్టు జడ్జీలు దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు నిలబడాలి. నన్ను అణగదొక్కాలని ప్రయత్నించే వారు దేశాన్ని నాశనం చేస్తున్నారు. బానిసత్వాన్ని స్వీకరించే కన్నా చావడం మేలు. భయానికి ఏ దేశమైతే తలవంచుతుందో ఆ దేశం ఉనికిలో లేకుండా పోతుంది. - ఇమ్రాన్‌ఖాన్



## ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న ట్రంప్ ప్రత్యర్థి



వచ్చే యేడాది జరగనున్న అధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున నామినేషన్ కోసం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాన ప్రత్యర్థిగా పోటీపడుతున్న ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్ దీర్ఘకాలంగా బహిరంగ సాంస్కృతిక సంప్రదాయవాది. ఆయన బుధవారం తన 2024 యుఎస్ అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. 44 ఏళ్ల రిపబ్లికన్ గవర్నర్ ట్విట్టర్ సీఈఓ ఎలోన్ మస్క్‌తో ఆన్‌లైన్ సంభాషణలో తన నిర్ణయాన్ని ప్రకటించాలని యోచిస్తున్నారు.

## 'మైక్రోసాఫ్ట్' నెట్‌వర్క్‌పై చైనా హాకర్ల దాడి



మైక్రోసాఫ్ట్, పాశ్చాత్య ఇంటెలిజెన్స్ భాగస్వాముల 'ఫైవ్ ఐస్' నెట్‌వర్క్ యునైటెడ్ స్టేట్స్‌లో క్లిష్టమైన మౌలిక సదుపాయాలపై చైనా ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లు దాడులు చేస్తున్నాయని ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ దాడుల వెనక గతంలో గూఢచర్య కార్యకలాపాలతో ముడిపడి ఉన్న చైనా ప్రభుత్వ-ప్రాయోజిత హ్యాకింగ్ గ్రూప్ వోల్ట్ టైఫూన్ ఉంది. ఇది యుఎస్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ నుంచి గూఢచారి, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలతో పాటు ఇతర దేశాల్లో ఉపయోగించగల సాంకేతికతలను ఉపయోగించింది. ఈ విషయాన్ని యునైటెడ్ కింగ్‌డమ్, యుఎస్ గురువారం తెలిపాయి.

## క్రూరమైన బెలారస్ జైలుకు 'నోబెల్' బహుమతి విజేత

నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అలెస్ బిలియాట్స్కీ బెలారస్‌లోని కనికరం లేని జైలుకు తరలించినందున తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నారని అతని భార్య నటాలియా పిన్‌చుక్ తెలిపారు. అధికారులు అలెస్‌కు భరించలేని పరిస్థితులను సృష్టిస్తున్నారని, అతని నుంచి ఒక్క లేఖ కూడా లేదని పిన్‌చుక్ పేర్కొన్నారు. ప్రసిద్ధ మానవ హక్కుల న్యాయవాది బిలియాట్స్కీ, అధ్యక్షుడు లుకాషెంకో పాలనకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలకు ప్రతిస్పందనగా దోషిగా నిర్ధారించారు.

## పనామా-కొలంబియా సరిహద్దులో భూకంపం

పనామా-కొలంబియా సరిహద్దులో బుధవారం అర్ధరాత్రి 6.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. రెండు దేశాల్లోనూ ప్రకంపనలు వచ్చాయి. అయితే, నష్టంపై తక్షణ నివేదికలు లేవు. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం, పనామా, కొలంబియా సరిహద్దుకు సమీపంలో ఉన్న గల్ఫ్ ఆఫ్ డేరియన్‌లో బుధవారం అర్ధరాత్రి రిక్టర్ స్కేల్‌పై 6.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. కొన్ని నిమిషాల తర్వాత, అదే ప్రదేశంలో 4.9 తీవ్రతతో భూకంపం సంభవించింది.

# ట్యునీషియాలో నిరంకుశత్వం!

### విపక్ష నేతల నిర్బంధం
### ఆఫ్రికన్ కోర్టును ఆశ్రయించిన బాధిత కుటుంబాలు



ట్యునీషియాలో ప్రజాస్వామ్యాన్ని కాదని నిరంకుశంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు కైస్ సయీద్‌పై ప్రజాస్వామ్యవాదులు ధ్వజమెత్తుతున్నారు. తనను విమర్శించారనే నేరంపై ఇటీవల 20 మంది ప్రముఖ ప్రతిపక్ష నేతలను, జర్నలిస్టులు, అసమ్మతివాదులు, విపక్ష కార్యకర్తలను నిర్బంధించారు. వారి విడుదల కోసం ఆయా కుటుంబాలు ప్రస్తుతం ఆఫ్రికా మానవ హక్కుల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రజాస్వామ్య విధానాలను కాదని డిక్రీ ద్వారా పాలించడం ద్వారా అన్ని అధికారాలు తన చేతుల్లోనే ఉండాలనే ఉద్దేశంతో 2021 జూలైలో పార్లమెంట్‌ను రద్దుచేశారు. ఆ తరువాత తన సొంత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ఆయన రూపొందించిన రాజ్యాంగంలో న్యాయవ్యవస్థపై నియంత్రణను కూడా తన చేతుల్లోకి తీసుకున్నారు. అలాగే ఎన్నికల సంఘాన్ని పరిమితంచేసి అపరిమితమైన అధికారాలను చేజిక్కించుకున్నారు. నెమ్మదినెమ్మదిగా ప్రజాస్వామ్య పాలనకు తిలోదకాలిచ్చేసి నిరంకుశ అధికారాలను తనకు తాను కట్టబెట్టుకుని పరిపాలిస్తున్న సయీద్ పట్ల దేశంలో వ్యతిరేకత ప్రారంభమైంది. సయీద్‌ను రాచెడ్ ఘన్నౌచి తీవ్రంగా విమర్శించేవారు. ఆయనతో పాటు తనను వ్యతిరేకిస్తున్న వారాంతా ప్రస్తుతం జైల్లో ఉన్నారు. దేశంలో చెలరేగుతున్న సయీద్ నిరంకుశ పాలన గురించి అంతర్జాతీయ సమాజానికి తెలియాలనే ఉద్దేశంతో జైల్లో ఉన్న నేతల బంధువులు, కుటుంబాలు ఆఫ్రికన్ న్యాయస్థానాచాన్ని ఆశ్రయించారు. ఘన్నౌచి కుమార్తె యుస్రా మాట్లాడుతూ, దేశంలో నిరంకుశ ప్రభుత్వంతో ఇక్కట్ల పాలవుతూ జైల్లో మగ్గుతున్న వారందరి తరఫున తాము నిలబడతామని ప్రకటించారు. దేశంలో నిరంకుశ విధానాలతో పరిపాలన సాగిస్తున్న వారి ఆటలు సాగవని, తమకు స్వేచ్ఛ, తమ హక్కులకు పరిరక్షణ ఆఫ్రికన్ మానవ హక్కుల న్యాయస్థానం ద్వారా లభించగలవన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. అయితే, నిర్బంధంలో ఉన్నవారంతా దేశద్రోహులని, ఉగ్రవాదులని అధ్యక్షుడు ఆరోపిస్తున్నారు. ప్రత్యర్థులు అతని చర్యలను 'తిరుగుబాటు' అని పిలుస్తారు. ఒక దశాబ్దం క్రితం ప్రాంతంలో అరబ్ స్ప్రింగ్ తిరుగుబాట్ల నుంచి ఉద్భవించిన ఏకైక ప్రజాస్వామ్యంలో నిరంకుశ పాలనను తిరిగి తీసుకొచ్చారనేది వారి వాదన. నిరంకుశంగా వ్యవహరిస్తున్న ట్యునీషియాపై ఆంక్షలు విధించాలని అమెరికా, యుఈ దేశాలకు ప్రజాస్వామ్య ప్రియులు విజ్ఞప్తిచేస్తున్నారు.

## ఏడేళ్ల తర్వాత సౌదీలో ఇరాన్ రాయబారి నియామకం

సౌదీ అరేబియాకు ఇరాన్ రాయబారిని నియమించింది. ప్రాంతీయ ప్రత్యర్థులు సంబంధాలను తెంచుకున్న ఏడేళ్ల తర్వాత ఇరాన్ రాయబారిని నియమించడం విశేషం.కొత్త రాయబారి అలీరెజా ఎనయటి గతంలో కువైట్‌లో ఇరాన్ రాయబారిగా, విదేశాంగ మంత్రికి సహాయకుడిగా, విదేశాంగ మంత్రిత్వ శాఖలో గల్ఫ్ వ్యవహారాల డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారని ఇరాన్ డైలీ తెలిపింది. ఇస్లామిక్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అతని నియామకంపై ధ్రువీకరణ అందలేదు. షియా మతగురువు నిమ్ర్ అల్-నిమ్ర్‌ను ఉరితీసినందుకు నిరసనల సందర్భంగా టెహ్రాన్‌లోని రాయబార కార్యాలయం, రెండో నగరంలోని మషాద్‌లోని కాన్సులేట్‌పై దాడి చేయడంతో సౌదీ అరేబియా 2016లో ఇరాన్‌తో సంబంధాలను తెంచుకుంది.

# బల్గేరియన్ రచయితకు బుకర్ ప్రైజ్

బల్గేరియన్ రచయిత జార్జి గోస్పోడినోవ్, అనువాదకురాలు ఏంజెలా రోడెల్ ఈ యేటి బుకర్ ప్రైజ్ గెలుచుకున్నారు. వారు రాసిన హాస్య నవల 'టైమ్ షెల్టర్'కు ఈ బహుమత ప్రకటించారు. నాస్టాల్జియాకు సంబంధించి ప్రమాదకర ఆకర్షణకు సంబంధించిన నవల ఇది. ఈ బహుమతి కోసం ఆరుగురు పోటీపడ్డారు. ఇది ఆంగ్లంలోకి అనువదించబడిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న కల్పనలను గుర్తించింది. ప్రైజ్ మనీలో 50,000 పౌండ్లు (%వి%62,000) రచయిత, అనువాదకుల మధ్య విభజించారు. 'టైమ్ షెల్టర్' గతాన్ని పునఃసృష్టించే ఒక క్లినిక్‌ని ఊహించింది. ఒక్కో అంతస్తు ఒక్కో దశాబ్దాన్ని పునరుత్పత్తి చేస్తుంది. చిత్తవైకల్యం ఉన్న వ్యక్తులు వారి జ్ఞాపకాలను అన్‌లాక్ చేయడంలో సహాయపడే మార్గంగా ఉద్దేశించింది. బల్గేరియాలో అత్యధికంగా అనువదించబడిన రచయితల్లో గోస్పోడినోవ్ ఒకరు. 'టైమ్ షెల్టర్' ఇటాలియన్ అనువాదంలో సాహిత్యం కోసం ఇటలీ స్ట్రెగా యూరోపియన్ బహుమతిని కూడా గెలుచుకుంది. అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ ప్రతి సంవత్సరం యుకె లేదా ఐర్లాండ్‌లో ప్రచురితమైన అనువాద కల్పనకు అందజేస్తారు.

## ఇమ్రాన్ పార్టీపై నిషేధాస్త్రం?

### పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్

మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు తర్వాత సైనిక స్థావరాలపై ఆయన మద్దతుదారులు దాడి చేసిన నేపథ్యంలో పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీపై నిషేధం విధించే అవకాశం ఉందని పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. గత 9న 70 ఏళ్ల ఖాన్‌ను పారామిలటరీ రేంజర్లు అరెస్టు చేసిన తర్వాత దేశంలో పలుప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు చెలరేగాయి. ఇమ్రాన్ పార్టీ పిటిఐ కార్యకర్తలు లాహోర్ కార్ప్స్ కమాండర్ హౌస్, మియాన్‌వాలి ఎయిర్‌బేస్, ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం సహా డజను సైనిక స్థావరాలను ధ్వంసం చేశారు. రావల్పిండిలోని ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌పై కూడా మొదటిసారిగా గుంపు దాడి చేసింది. హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్య 10కి చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. 'ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కానీ ఖచ్చితంగా సమీక్ష జరుగుతోం'దని ఆసిఫ్ అన్నారు. అయితే, చివరకు ప్రభుత్వం మాజీ పాలక పక్షాన్ని నిషేధించాలని నిర్ణయించినట్లయితే, ఈ అంశాన్ని పార్లమెంటు ఆమోదానికి పంపుతామని ఆయన చెప్పినట్లు జియో న్యూస్ నివేదించింది. ఇమ్రాన్ అరెస్టు తరువాత జరిగిన దాడులు, నిరసనలు అంతా ముందుగా వేసుకున్న పథకం ప్రకారం జరిగినవేనని ఆయన అభిప్రాయపడ్డారు. చాలా సాక్ష్యాధారాలున్నాయని, వారి వ్యక్తులు తమను తాము ముందే చెప్పుకుంటున్నారని డాన్ వార్తాపత్రిక పేర్కొంది.